నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 21 ఆగస్టు 2023

బీఆర్ఎస్ తొలి జాబితాలో

ఆరుగురు సిట్టింగ్‌లకు ఛాన్స్

ఇద్దరికి ఉద్వాసన ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి బీఆర్ఎస్ తొలి జాబితాలో 8మందికి అవకాశం లభిస్తుందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికీ కొన్ని లీకులు బహిర్గతం కావడంతో ఇద్దరు సిట్టింగ్‌లకు ఉద్వాసన పలికి మరో ఇద్దరు ఎమ్మెల్సీలకు అక్కడ అవకాశం కల్పిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరో 4 స్థానాలు మలి విడతలో ప్రకటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ లీకులతో ఇప్పటికే జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల బీఆర్ఎస్‌లో రచ్చ ప్రారంభమైంది. ఈనెల 21న బీఆర్ఎస్ తొలి జాబితాను సీఎం కేసీఆర్ ప్రకటిస్తారని ప్రచారం జరుగుతుండడంతో అటు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో, ఇటు పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. తొలి జాబితాలో పాలకుర్తి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట(ఎస్సీ), నర్సంపేట, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లకే అవకాశమని, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లకు ఉద్వాసన పలుకనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈనెల 21న బీఆర్ఎస్ తొలి జాబితా ప్రకటించే అవకాశముండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ టికెట్ దక్కించుకునే అభ్యర్థులపై ఆసక్తికరమైన చర్చ చోటుచేసుకుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను బీఆర్ఎస్ తొలిజాబితాలో 8 నియోజకవర్గాలకు తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. ఈ మేరకు రాజకీయ వర్గాల్లో పతాకస్థాయిలో చర్చ జరుగుతుంది. ఈ ఎనిమిది నియోజకవర్గాల్లో ఆరు స్థానాల్లో సిట్టింగ్‌లకే అవకాశం కల్పిస్తుండగా, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లకు ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో ఆ రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల అనుచరుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. తొలి జాబితాలో పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ పశ్చిమలో ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట (ఎస్సీ)లో ఎమ్మెల్యే అరూరి రమేష్, నర్సంపేటలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పేర్లు ఖరారయ్యాయని ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్యలకు ఉద్వాసన పలికే అవకాశాలు మెండుగా వున్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. గత కొద్ది రోజులుగా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో పార్టీ టికెట్‌ల విషయంలో తీవ్ర ప్రచారం నెలకొంది. సిట్టింగ్‌లకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరిగిన నేపథ్యంలో పార్టీ నాయకత్వం నుండి లీకులతో ఈ రెండు నియోజక వర్గాల్లో గందరగోళం నెలకొంది. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై సొంత కుమార్తెనే భూకబ్జా ఆరోపణలు చేయడం ఆయన్ను నైతికంగా దెబ్బతీసింది. భూకబ్జా ఆరోపణ లతోపాటు ఒంటెద్దు పోకడలతో ఎమ్మెల్యే పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడం 'ముత్తిరెడ్డి'కి మైనస్‌గా మారింది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ముందు నుండి ఇద్దరు మాజీ డిప్యూటీ సిఎంలు డాక్టర్ తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరిల మధ్య వార్ నడుస్తూనే వుంది. పార్టీ రెండుగా చీలిపోయి పార్టీ కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహించడం ని యోజకవర్గంలో పరిపాటిగా మారింది. 'తాటికొండ'పై ఒకవైపు అవినీతి, మరోవైపు లైంగిక వేధింపుల ఆరోపణలతో వివాదా స్పదంగా మారిన విషయం విదితమే. ఒకానొక దశలో డాక్టర్ రాజయ్య, 'కడియం'పై వ్యక్తిగత విమర్శలకు దిగడంతో నియో జకవర్గంలోని కుమ్ము లాటలు రాష్ట్రస్థాయిలో ప్రచారమయ్యా యి. ఈ దశలో పార్టీ అధిష్టానం 'తాటికొండ'ను మందలించిన ట్లు ప్రచారం జరిగింది. ఏదేమైనా వచ్చే ఎన్నికల్లో స్టేషన్‌ఘన్ పూర్ నుండి ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి అవకాశమిస్తున్నట్లు తొలి జాబితాలోనే ఆయన పేరుంటుందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది.



సర్దుబాట్లు.. హామీలు

సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చితే వారికి భవిష్యత్తులో పదవుల విషయంలో నేరుగా సీఎం హామి ఇచ్చి సర్దుబాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. పలు నియోజకవర్గాల్లో పార్టీ టికెట్‌ల కోసం గట్టిగా పట్టుబడుతున్న నేతలను సైతం నేరుగా పిలిచి సీఎం లేదా మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు అవసరం మేరకు హామిలనిచ్చి సర్దుబాట్లు చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

మలివిడతలో మరో నాలుగు..

మలివిడతలో బీఆర్ఎస్ వరంగల్ తూర్పు, మహబూబాబాద్ (ఎస్టీ), డోర్నకల్ (ఎస్టీ), ములుగు (ఎస్టీ) నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించ నున్నట్లు తెలుస్తుంది. ఇందులో ప్రధానం గా ఈ నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులను మార్చే అవకాశా లున్నట్లు ప్రచారం జరుగుతోంది. మహబూబాబా ద్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను, వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మార్చే అవ కాశముందని తెలుస్తుంది. మహబూబాబాద్ నియోజక వర్గంలో శంకర్‌నాయక్‌కు ఉద్వాసన పలికితే మంత్రి సత్యవతి రాథోడ్‌కు పార్టీ టికెట్ ఇచ్చే అవకాశముంది. డోర్నకల్ నియోజకవర్గంలో సీనియర్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ లేదా ఆయన కుమార్తె ఎంపి మాలోత్ కవితకు ఇచ్చే అవకాశముంది. ములుగు నియోజకవర్గంలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క వుంది. ఇక్కడ గట్టి అభ్యర్థి కోసం బీఆర్ఎస్ నాయకత్వం అన్వేషిస్తుంది. ఇక్కడి నుండి ములుగు జడ్పీ ఛైర్‌పర్సన్ బడే నాగజ్యోతితోపాటు, మాజీ ఎంపి సీతారాంనాయక్, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ అప్పయ్య తదితరులు పార్టీ టికెట్ కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. సీతక్కను ఓడించే సత్తా గల నేతతోపాటు సామాజికవర్గాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఎంపిక చేసే అవకాశముంది.

నగర అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలి

మైసమ్మ,పోచమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



నగర అభివృద్ధికి అందరూ సమిష్టిగా పని చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వడ్డేపల్లి పార్కులో ఆదివారం 60వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాల కోసం ముఖ్య నాయకులతో వివిధ విభాగాల అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. హాజరై ప్రధానమైన ఐదు సమస్యల గురించి ప్రస్తా వించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు, డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. పెరుగుతున్న జనాభా ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం చాలా చిన్నదిగా ఉందని అందుకోసం రోడ్ల విస్తరణ బాధ్యత కుడాకు అప్పగించామని తెలిపా రు. వడ్డేపల్లిలో సెప్టెంబర్ 3వ తేదీన మైసమ్మ పండుగను, సెప్టెంబర్ 10వ తేదీన పోచమ్మ పండు గను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 60 డివిజన్ పరిధిలో పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని, పాక్షికంగా ధ్వంసమైన ఇండ్ల కు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఇప్పటికే అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి బీసీ బంధు కింద లక్ష రూపాయల రుణ సహాయాన్ని 300 మందికి అందించామని అన్నారు. మరొక దఫా కూడా అప్లై చేసుకోవాలని అన్నారు. దళితబంధు కింద అనేకమంది లబ్దిదారులకు లబ్ధి చేకూర్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటందిస్తుందని అన్నారు. పెన్షన్లు రాని వారికి ఆసరా, వితంతు, వద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లను కూడా త్వరలో అందిస్తామని తెలిపారు. డివిజన్ పరిధి లిస్టును తయారుచేసి అధికారులకు అందించాలని తెలిపారు. రేషన్ షాపు దూరమైతుందని కొంతమంది ప్రజలు తెలుపగా సమస్యను తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు. కళాశాల విషయంమై కళాశాల ప్రాంగణంలో బురద కాకుండా మొరం కానీ,డస్ట్ కానీ పోయిస్తానని అన్నారు. విద్యుత్ సమస్యలుపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్,మాజీ కార్పొరేటర్ మిడిదొడ్డి స్వప్నశ్రవణ్ కుమార్,వివిధ సంఘాల నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


స్థానికుడే ముద్దు... స్థానికేతరుడు వద్దు

రాజయ్యకే టిక్కెట్టు ఇవ్వాలని నిరసన

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

స్థానికుడే ముద్దు... స్థానికేతరుడు వద్దని రాజయ్య వర్గీయులు గోబ్యాక్ కడియం అంటూ నియోజక వర్గ కేంద్రంలో డా బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆదివారం నిరసన వ్యక్తం చేస్తూ పెద్దయెత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి గాంధీ చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి మాట్లాడుతూ పిల్లల వైద్యుడిగా ఎంతో పేరు గాంచిన ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య వలసవాద రాజకీయాలకు స్వస్తి పలకాలని ప్రజల కోరిక మేరకు నాడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి, స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాల్సిందేనని అధికార కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి నియోజక వర్గ ప్రజల తరపున త్యాగం చేసి, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ జెండా పట్టుకున్నట్టు గుర్తు చేశారు. మూడు పర్యాయాలు గెలిచి ప్రజల కష్ట సుఖాలలో పాల్పంచుకున్నాడని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కాలికి గజ్జె కట్టి క్షేత్రస్థాయిలో ఎంతో శ్రమించిన నాయకుడని అన్నారు. సుపరిపాలన అందిస్తున్న తరుణంలో పోటీగా స్థానికేతరుడైన కడియం శ్రీహరి కేవలం అధికార యావతో వస్తున్నారని అన్నారు. ఒక్క కుటుంబంలాంటి పార్టీలో చిచ్చు పెడ్తున్నారని అన్నారు. అతను ఎస్సీ కాదని, ఒకవేళ అయితే ప్రజల ముందు నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వలసవాదులు వద్దు.. స్థానికుడైన రాజయ్య టిక్కెట్టు ఇవ్వాలని, రాజన్నను ఐదో సారి గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసి సింగపురం దయాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ రెడ్డి, యేసు బాబు, కనకం గణేష్, శ్రీనివాస్, తాటికొండ రమేష్, ఆకారపు అశోక్, మహిళా నాయకులు స్వాతి రెడ్డి, బొల్లు లక్ష్మి, జ్యోతి రెడ్డి, మౌనిక, బాబు, తదితరులు పాల్గొన్నారు..







కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా...

పని చేయాలి : డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ వైస్ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ అన్నారు. ఆదివారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను బెల్లయ్యనాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. చేవెళ్లలో జరిగే ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ రాబోయే సార్వత్రిక ఎన్నికలు, తదితర అంశాలపై చర్చించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఖర్గే దిశా నిర్దేశం చేశారని తెలిపారు.



సిరికొండకే టికెట్ ఇవ్వాలి

సెల్ టవర్ ఎక్కి సిరికొండ అభిమానుల నిరసన

జయశంకర్ జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆయన వీరాభిమానులు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఎమ్మెల్యే గండ్రకు టికెట్ కేటాయించొద్దని, ఆయనకు టికెట్ ఇస్తే ఓటమి ఖాయం అని, ఉద్యమ కారుడు సిరికొండకు అన్యాయం చేయవద్దని కోరారు. టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న వారిలో శ్రీకాంత్, బియ్యాని పూర్ణ చెందర్‌యాదవ్, పద్వి ఉన్నారు. టవర్ ఎక్కిన విషయం తెలిసుకున్న సిరికొండ అభిమానులు, నేతలు భారీగా అక్కడికి చేరుకున్నారు. సుమారు గంటపాటు సిరికొండకే టికెట్ ఇవ్వాలంటూ నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేపట్టారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సెల్ టవర్ ఎక్కిన వారిని కిందికి దింపి వారితో పాటు మరి కొంతమంది సిరికొండ అభిమానులను అరెస్టు చేసి పోలిస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వదిలిపెట్టారు.



విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటం

నేడు కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం

నవతెలంగాణ-జనగామ

విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటం నిర్వహిస్తుందని ఆ సంఘం జనగామ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం అన్నారు. జనగామ జిల్లాలోని విద్యారంగ సంస్థల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్ర ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ధర్మ బిక్షం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మరియు సంక్షేమ వసతి గహాల్లో , గురుకులాల్లో , ప్రభుత్వా విద్యా సంస్థలలో సమర భేరి సైకిల్ యాత్ర బృందం పర్యటన చేసి సమస్యలు తెలుసుకున్నట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించింది అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన రాష్ట్రంలో కేజీ టు పీజీ విద్య లేదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. జిల్లా సంక్షేమశాఖ అధికారులు పర్యవేక్షణ లేదని కేవలం పేరుకే అధికారులు ఉన్నారని అన్నారు. అలాగే జిల్లా కలక్టర్ ఏ ఒక్క రోజు కూడా సంక్షేమ హాస్టల్ సందర్శించింది లేదని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక మండల విద్యాధికారి పోస్ట్ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లాలోని పలు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి నేడు జిల్లా కలక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ నాయకులు లవకుమర్, యకన్న, ఉదయ్, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డడ లక్ష్మి బ్యారేజీ85 గేట్లు ఎత్తివేత

61230 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని లో లక్ష్మి(మేడిగడ్డ) బ్యారేజీ 85 గేట్లను ఆదివారం అధికారులు ఎత్తివేశారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద నీరు రావడంతో జలకళ సంతరించుకుంది. బ్యారేజీలో 85 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తి గేట్లను ఎత్తి 248070 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. బ్యారెజికి ఎగువ నుంచి 248070క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం 100 మీటర్ల గాను 92.40 మీటర్ల నీటి నిల్వ ఉంది.అటు అన్నారం (సరస్వతీ) బ్యారేజీ వద్ద 18 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. అన్నారం బ్యారేజీ ఇన్ ఫ్లో 18562 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 45090 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం 10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 7.451 టీఎంసీలుగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద ప్రవాహం పెరుగుతోంది. దిగువన ఉన్న గోదావరి తీర ప్రాంత ప్రజలను, చేపల వేటగాళ్లను జలప్రాంతాలు, చేపల వేటకు వెళ్లవద్దని అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూడాలని ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అనుక్షణం పరిస్థితిని సమీక్షించడానికి అధికారులు అందుబాటులో ఉన్నారు.





రాజీవ్ గాంధీ సేవలు చిరస్మనీయం

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి

గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మనీయమని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 79వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీవిగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ.... రాజీవ్‌గాంధీ అతి చిన్న వయసులోనే దేశ ప్రధాని పదవిని చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. రాజీవ్ గాంధీ నేటికీ కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టెలికాం రివల్యూషన్ పితామహునిగా కీర్తించబడుతున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు చేసిన గొప్ప దార్శనికుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ, ఆయన అందించిన సేవల, సంస్కరణలు నేటికి దేశ పౌరులు సజీవంగా వినియోగించుకుంటున్నారని చెప్పారు. దేశ ఐక్యత, సమానత్వం, సౌభ్రాతత్వం కోసం కషి చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఎస్టి విభాగం జిల్లా అధ్యక్షుడు పోరిక సమ్మయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీను,జిల్లా నాయకులు వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి,బుర్ర కొమురయ్య, అంబాల శ్రీను, పట్టణ కమిటీ నాయకులు పోనాకంటి శ్రీను, వేణుగోపాల్, కంచర్ల సధానందం, ఐలవేణి రమేష్, శుభాష్,బౌతు రాజేష్, పైతారి రాజు, రజనీకాంత్ గౌడ్, మహేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

సెలవు రోజున కాడెడ్లతో గొర్రు పట్టి ....

కూలి పనులకు వెళ్ళిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ - ములుగు



ప్రకృతి ప్రకోపించిన బెదరకుండా ప్రపంచానికి అన్నం పెట్టడం కోసం వ్యవసాయం చేస్తున్న రైతన్నలది మొక్కవోని ధైర్యమని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఎప్పటిలానే ఆదివారం సెలవు రోజున వ్యవసాయ కూలీ పనుల కోసం తస్లీమా పొలం బాట పట్టారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రాల రాజయ్య - రూప దంపతులకు చెందిన పొలంలో కాడెడ్లతో గొర్రు పట్టి బురద జంబు కొట్టారు. మహిళ కూలీలతో కలిసి నాటు వేశారు. మధ్యాహ్నం మహిళలతో కలిసి అన్నం తిన్నారు. మనకు అన్నం పెట్టడం కోసం ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎందుర్కొంటూ పంటలు పండిస్తున్నారని తస్లీమా అన్నారు. రోజంతా పని చేసినందుకు గాను యజమాని నుండి 300 రూపాయలు కూలీగా తీసుకుని మరొకరికి ఇచ్చారు. అనంతరం మహిళా కూలీలు మాట్లాడుతూ ఆఫీసర్ అనే హొదాను మర్చిపోయి తస్లీమా అక్క మాతో రోజంతా పని చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

అశోక్‌కు రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ అవార్డు

అవార్డు అందజేసిన మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అవార్డులు హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా దండుగుల అశోక్ అవార్డు అందుకున్నాడు. రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో గణపురం మండల కేంద్రానికి చెందిన దండుగుల అశోక్ ద్వితీయ బహుమతి సాధించాడు. తెలంగాణ భాష సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో భూపాలపల్లి జిల్లా నుండి దండుగల అశోక్ (సూర్య పత్రిక ఫోటో జర్నలిస్ట్) ప్రథమ బహుమతి సాధించాడు. ఈ అవార్డు మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అందుకున్నాడు.

ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం

రూ.3కోట్లు మంజూరు పట్ల గౌడ సంఘాల జేఏసీ కృతజ్ఞతలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

హైదరాబాద్ రాజధాని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3కోట్ల నిధులు మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, గౌరవఅధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి అశోక్ గౌడ్, ముఖ్య సలహాదారు బుర్ర కుమారస్వామి గౌడ్, కన్వీనర్ పులి వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. యుద్ధ వీరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసి నిధులు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రానున్న రోజుల్లో గౌడ కులస్తుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల జేఏసీ నేతలు సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ మంత్రి శ్రీనివాస్ గౌడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జేఏసీ నాయకులు పాల్గొన్నారు.





రోగులను పరామర్శించిన సామాజిక న్యాయ వేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ లోని బంజర ఎల్లాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి సుగుణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండ రోహిణి హాస్పిటల్ లో సర్జరీ చేయించుకుని వైద్యం పొందుతున్న సుగుణను, మంగపేట మండలం చీపురుదుబ్బ గ్రామానికి చెందిన రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మంకిడి బుచ్చయ్య ఆరేపల్లి ఎస్ఎస్ఆర్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతుండగా ఆదివారం సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ పరామర్శించి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి, గ్రామస్తులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో ....

ఎలాంటి సంబంధం లేదు

దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమా.?

బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు.. జాగరి హరీష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల నుండి పెద్దతూండ్ల, కిషనరావుపల్లి, గ్రామాల మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు రోడ్డుకు ఫారెస్ట్ క్లియరెన్సీ గురించి తమ నాయకులు మాట్లాడితే ఓసీపీ బ్లాక్1లో ఆర్అండ్ఆర్ ప్యాకేజిపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడం విడ్డురంగా ఉందని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, ఎస్సి సెల్ అధ్యక్షుడు బూడిద సాధానందం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రోడ్డుకు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొచ్చింది తమ నాయకుడు పుట్ట మధు అని చెబుతుంటే అక్రమ వసూళ్లు చేశారంటూ అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వసూళ్ల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొత్తేమి కాదని ఇందుకు నిదర్శనమే ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు పాల్పడటమేనని అన్నారు. ఎంపీపీ చెక్కుల కుంభకోణంలో ఇప్పటికీ కూడా కోర్టుల చుట్టూ తిరగడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఫారెస్ట్ క్లియరెన్స్ చెన్నై నుండి వస్తే హైదరాబాద్ అని అబద్ధపు మాటలు చెప్పేది కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇప్పటికైనా నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వసూళ్ల భాగోతాలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని, కాంగ్రెస్ నాయకులు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి నారమల్ల నవీన్,బూడిద సతీష్,తాండ్ర సదానందం, బండి రణధీర్ రావు, అంగజాల సంతోష్,కందుల సాయి, గాధనవెన కిరణ్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ల ముట్టడి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జరిగే కలెక్టరేట్ల ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు గోమాత నరేష్, దుర్గం కోటేష్ కోరారు. ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ సమావేశం ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లాలో కాలేజ్ హాస్టల్‌కు సొంత భావనాలు ఏర్పాటు చేయాలని కోరారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల విద్యార్థులకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి మన బస్తీ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలులు, బాలికల ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కాలేజీకి గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారున. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆధునీకరణ బీజం వేసి నేడు అనుభవిస్తున్న ఫలాలను మనకు అందించిన ఘనత రాజీవ్‌గాంధీ త్యాగ ఫలితమే అన్నారు. సైన్స్ ఐటీ రంగాన్ని తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప వ్యక్తి అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి పేదల గుండెల్లో నిలిచి పోయిన మహనీయుడని కొనియాడారు. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కోరయ్య, సీనియర్ నాయకులు చిలకల రాయకుమురు, దొడ్డి కిష్టయ్య, గుమ్మడి సత్యనారాయణ



సర్పంచులు గజ్జి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాజన్న, వలబోజుల నరేష్, నాయకులు నేరెళ్ల సమ్మయ్య కొక్కుల రమేష్, ఆరెల్లి సదానందం, చిలుముల రాజమౌళి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల, రుద్రారం గ్రామాల్లో

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల, రుద్రారం గ్రామాల్లో బారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు రాజీవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీపీ మల్హర్ రావు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్,మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య,సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు,ఉప సర్పంచ్ చెంద్రయ్య,నాయకులు భోగే మల్లయ్య, కేశారపు చెంద్రయ్య, బండి స్వామి,శివ, ప్రభాకర్,పుప్పాల రాజు, కుంట సది, సాత్విక్,రాజయ్య పాల్గొన్నారు.



గుడికి మైక్ సెట్ అందజేసిన ఎంపీపీ

నవతెలంగాణ-చిట్యాల

గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి దావు వెంకటమ్మ-మల్లారెడ్డి జ్ఞాపకార్థంగా ఎంపీపీ దావు వినోదావీరారెడ్డి మైక్ సెట్‌ను ఆదివారం అందజేశారు. చల్లగరిగా, ముచినిపర్తి గ్రామాల గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ముచినిపర్తి గ్రామ శివారులో నిర్మించుకున్న ఆలయానికి మైక్ సెట్ ను అందజేసిన ఎంపీపీకి ఇరు గ్రామాల గౌడ్ గీత కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా కుసుమ జగదీష్ 47వ జయంతి వేడుకలు

నవతెలంగాణ - ములుగు/మంగపేట

ములుగు జిల్లా మొదటి జిల్లా పరిషత్తు చైర్ పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారులు కుసుమ జగదీష్ 47వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఆవరణలో ఆదివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి పార్టీ శ్రేణుల మధ్యలో కేక్ కట్ చేసి జగదీష్ జ్ఞాపకాలను స్మరించుకున్నారు. వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తోబుట్టువువలె తనను చూసుకున్నారని, వారి అనురాగలను ఆప్యాతలను స్మరించుకున్నారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, జిల్లా నాయకులు, ములుగు మండల నాయకులు, వివిధ హెూదాలో ఉన్న ప్రజాప్రతినిధులు,యువకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





మంగపేట రాజుపేటలో...

ములుగు జిల్లా తొలి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్ జయంతి వేడుకలను మంగపేటగ మండలంలోని రాజుపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాజుపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, బీఆర్ఎస్ యూత్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ ముఖ్య అతిధులుగా హాజరై కుసుమ జగదీశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోట రమేష్, బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ జరిగిన ఉద్యమంలో కుసుమ జగదీశ్ చురుకైన పాత్ర పోషించారన్నారు. ములుగు జడ్పీ చైర్మన్ హెూదాలో ములుగు జిల్లా అభివృద్ధికి కుసుమ జగదీశ్ ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. జిల్లా జీవ వైవిద్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు, బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు యడ్లపల్లి నరసింహరావు, బండ్ల మధు బాబు, చదలవాడ సాంబశివరావు, రాజమల్ల సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీణ్, రూప భద్రయ్య, గుమ్మల వీరా స్వామి, మంచాల నాగేంద్ర కుమార్, మలికంటి శంకర్, యస్కే రాయ సాహేబ్, కర్రీ శ్రీను, ఎస్డీ.హుసేన్, యగ్గడి అర్జున్, ఇందారపు రమేష్, కౌసర్, కొమరం శివాజీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



కర్ణాటక డిప్యూటీ సీఎంను కలిసిన దూడపాక శంకర్

నవతెలంగాణ-గణపురం

కర్ణాటక డిప్యూటీ సీఎం కాంగ్రెస్ పార్టీ కర్ణాటక పిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సౌత్ జోన్ ఇన్‌చార్జి డీకే శివకుమార్ ను ఆదివారం కర్ణాటకలోని ఆయన నివాసంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ భూపాల పల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చిన సందర్భంగా శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వర్షానికి కూలిన పూరిల్లు

నవతెలంగాణ-వాజేడు

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చింతూరు గ్రామానికి చెందిన టేకుల పోషక్క(70) అనే నిరుపేద వద్ధురాలి పూరిల్లు శనివారం కూలింది. దీంతో ఇంట్లోని వస్తువులు దుస్తులు అన్ని తడిసి ముద్దయ్యాయి.ప్రమాద సమయంలో ఇంట్లో వద్దురాలు లేనందున పెను ప్రమాదం తప్పింది. సర్వం కోల్పోయిన వృద్ధురాలికి ప్రభుత్వం పరంగా సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు. గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేయాలని బాధితురాలు కోరోరు.

చోరీ కేసులో దొంగలు అరెస్ట్

సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-మంగపేట

మంగపేట మండలంలోని కమలాపురం సాయిబాబా ఆలయంలో పది రోజుల క్రితం దొంగతనానికి పాల్పడ్డ కమలాపురానికి చెందిన నిమ్మల వినయ్ కుమార్, ఇటుకల నిఖిల్‌తో పాటు మరో ఇద్దరు బాలులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు మంగపేట ఎస్సై జి రవి కమార్ ఆదివారం తెలిపారు. కమలాపురంలోని సాయి బాబా ఆలయంలో జరిగిన హుండీ దొంగతనం కేసులో నిందితులు కమలాపురం గ్రామంలోని పల్లె ప్రకృతి వనం వద్ద ఉన్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో అక్కడికి వెళ్లితనిఖీ చేశారు. కమలాపురానికి చెందిన నిమ్మల వినయ్ కుమార్, ఇటుకల నిఖిల్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. వారు పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు వెంబడించి వారిని పట్టుకుని నలుగురిని విచారించగా కమలాపురం సాయిబాబా ఆలయంలో జరిగిన దొంగతనంతో పాటు గతంలో మరిన్ని నేరాలు చేశామని ఒప్పుకున్నారు. నిందితుల దొంగిలించిన హుండీ, రూ.18వేల880 నగదు, ద్విచక్ర వాహనం, 8 గ్రాముల నల్లపూసల తాడు, 1 బంగారు బిళ్ళ, 7 బంగారు గొట్టాలు (14 గ్రాముల బంగారం) స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రవి కుమార్ తెలిపారు.





సిరికొండకే భూపాలపల్లి టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-గణపురం

మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికే భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కోల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ నేత, బీసీ నాయకుడు సిరికొండ మధుసూదనాచారికి భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి చిన్న శ్రీనివాస్, పొన్నం రమేష్, మొగులోజు హగ్రీవ చారి, సముద్రాల రాజేందర్, గూడూరు శంకర్, శ్రీకాంత్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేగాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-వాజేడు

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్యకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ నియోజకవర్గ మండలాల నాయకులు ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును మణుగూరు క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. భద్రాచలం నియోజకవర్గంలో నిరంతరం పార్టీ కోసం కష్టపడి పనిచేసే వ్యక్తి, ప్రజల సమస్యలు పరిష్కరించే నాయకుడు నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బోదేబోయిన బుచ్చయ్యకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ పరిధిలో ఐదు మండలాల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





ఫొటో గ్రాఫర్ కుటుంబానికి భరోసా

నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం మండల కేంద్రం బీసీ మరిగూడెంకు చెందిన బొల్లే రమేష్ ఇటీవల అనారోత్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురు చేయూతనిచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో గ్రఫర్స్ సమావేశం కేఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. మృతుడు రమేష్ భార్య లక్ష్మీకి ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నుంచి రూ. 30000, రెడిను కలర్ ల్యాబ్ రూ.5000, చందన కలర్ ల్యాబ్ రూ.5000 వాజేడు వెంకటాపురం మండలం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నుంచి రూ.12000, రాష్ట్ర ఫోటోగ్రాఫర్ సంఘం నుంచి సహాయం కింద రూ.లక్ష గతంలో అందించారు. లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.1,60,000తో పాటు గత సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నాడు రూ.20000 అందించారు. ఈ ఏడాది బాధిత కుటుంబానికి రూ.10వేలు అసోసియేషన్ తరపున అందజేశారు. రూ. 12 వేల విలువచేసే ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ గుర్తింపు కార్డు కూడా అందజేశారు. మృతుడి పిల్లల చదువుల నిమిత్తం ఖర్చును ఉమ్మడి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ భరిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి గడదాసు సునీల్ ,వాజేడు వెంకటాపురం మండలాల అధ్యక్షులు చంద్రకళ పాల్గొన్నారు.

రోగాల భారీన పడుతున్న ప్రజలు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ వెనుక గణేష్ కాలనీలో నీలు నిలువ ఉండటం వలన ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి,ఎల్ రవి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ నీళ్లు అంతా కాలనీలో నిల్వ ఉండటం వలన అక్కడ ఉన్న ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు సర్పంచుకు తెలియజేసిన గాని ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు.



అలా నీళ్లు నిలువ ఉండటం వలన ఇళ్లలోకి పాములు తేళ్లు వస్తున్నాయన్నారు అదేవిధంగా ప్రజలకు డెంగ్యూ మలేరియా జ్వరాలు వస్తున్నాయన్నారు పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజల సమస్య పరిష్కరించాలని అన్నారు. లేని ఎడల ములుగు గణేష్ కాలనీ ప్రజలంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కాలనీ గ్రామస్తులు చింతల రవి, రమేష్ ,పాష తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన సలేంద్రపు మారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కటుంబాన్ని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పరామర్శించి రూ.3000 ఆర్థిక సాయంతోపాటు బియ్యం బస్తా అందజేశారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరతి పోచన్న, మహాదేవపూర్ మండల ఇన్‌చార్జి ఆన్కారి అశోక్, నలిమల వెంక్కన, సేలంద్రపు పోచన్న, పిట్టల స్వామి, చింతకింది రాజు, తది ఇతరులు పాల్గొన్నారు





చల్ల నారాయణరెడ్డి పరామర్శ

నవతెలంగాణ - కాటారం

హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన చిన్నాల సత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పి ఎస్ సి హెచ్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు..

మహాదేవపూర్ : హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మంథని నియోజకవర్గానికి చెందిన పలు కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన చల్ల ఓదెలు యాదవ్ గారి భార్య దేవిక అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

జెడ్పీటీసీ పరామర్శ

మండలంలోని ఎన్కపల్లి గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన బీసుల లచ్చక్క కుటుంబాన్ని ఆదివారం జడ్పీటిసి గుడాల అరుణ శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు పిట్టల చంద్రమౌళి, వార్డు మెంబర్, యూత్ మండల నాయకులు రవిచందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగుల దుర్గయ్య, బిసుల జయలక్ష్మి, బిసుల ఎల్లక్క, బిసుల రవి తదుపరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరికి వివోఏల సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వివోఏలకు సముచిత స్థానం కల్పించి పే స్కేల్ తో పాటు వారి డిమాండ్లను పరిష్కరిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రకటించడంతో ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హనుమకొండ లోని స్వగృహంలో పర్వత గిరి మండల వి ఓ ఏ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కమల పంతులు,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, వివోఏ ల మండల అధ్యక్షురాలు మిట్టపల్లి రజిత రావు, మరియూ వివోఏలు అరుణ, కవిత, జ్యోతి, జోత్స్న, యాక స్వామి, ఎం శ్రీనివాస్, రవి, రమేష్, శ్రీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే గండ్ర పల్లె నిద్ర

నవతెలంగాణ- శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో మన ఊరు మన రమణన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పల్లెనిద్ర చేయనున్నట్లు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా సాయంత్రం 5 గంటలకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరించి, సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. 22న మన ఊరు మనబడి అభివద్ధి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

స్విమ్మింగ్‌తో ఆరోగ్యానికి ఎంతో మేలు

వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ కందుకూరి సంజీవ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

స్విమ్మింగ్‌తో ఆరోగ్యానికి ఎంతో మేలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై హసన్‌పర్తి స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కట్టమైసమ్మ వద్ద బలిదేవర కార్యక్రమాన్ని ప్రారంభించి ఈతను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజు వ్యాయామం చేయడం తప్పనిసరి అన్నారు. వ్యాయామం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సంతోషం కలుగుతుందన్నారు. వ్యాయామంలో ఈత అతి ముఖ్యమైన వ్యాయామమని ఈత వల్ల శరీరంలోని అన్ని భాగాలకు రక్త ప్రసరణ జరిగి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి స్విమ్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పెద్దమ్మ శ్రీనివాస్, పోతరాజు విన్నర్ స్వామి, జన్ను రమేష్, అట్ల కర్ణాకర్, వేల్పుల పెద్దులు, వేల్పుల రమేష్, అరసం రాజు, ఉచిత రాజు, కనుకుంట్ల ప్రశాంత్, దాడి చిరంజీవి, ప్రకాష్, కాలె కుమారస్వామి, పిట్టల ముక్తీశ్వర్, శ్రీనివాస్, అజయ్, వెల్గటి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జహీరుద్దీన్‌కు జర్నలిస్టుల ఘన నివాళి



నవతెలంగాణ-హనుమకొండ/హనుమకొండచౌరస్తా

ఇటీవల అకాల మృతి చెందిన సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ కు జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) హనుమకొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ అధ్యక్షతన జహీరుద్దీన్ అలీఖాన్ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా ఫజల్ ఉర్ రహమాన్ వాజిద్ వ్యవహరించగా జహీరుద్దీన్ చిత్ర పటానికి జహీరుద్దీన్ కుటుంబ సభ్యులు, ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సియాసత్ న్యూస్ ఎడిటర్ అమెర్ అలీఖాన్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం జహీరుద్దీన్ నిరంతరం తపించేవారని అన్నారు. ఆయన మతి సామాజిక ఉద్యమాలకు, ప్రజాసంఘాలకు తీరని లోటు అన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మదు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి జహీరుద్దీన్ అలీఖాన్ ఎంతో కషి చేశారని అన్నారు. ఆయన అకాల మతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ శాంతి సంఘం అధ్యక్షులు డాక్టర్ అనీష్ సిద్దిఖీ, వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, జహీరుద్దీన్ అలీఖాన్ కుమారులు ఫకద్దీన్ అలీఖాన్, అస్టర్ అలీఖాన్ , జర్నలిస్టు నాయకులు కంకణాల సంతోష్,డాక్టర్ పొడుశెట్టి విష్ణు వర్ధన్, దండు మోహన్, పల్లె రామారావు,ఖాదర్ పాషా, వహీద్ గుల్షన్,ఎం.ఎ. నయీమ్, సయీద్, ఇస్మాయిల్ జబీ, శ్రీహరి రాజు, ఎండి. ఉస్మాన్ పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

భాను కిరణ్‌ను కలిసిన బాబురావు

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆప రేషన్స్ కేశవరాజు భాను కిరణ్‌ను రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఎస్.బాబురావు సేఫ్టీ వార్డెన్ వరంగల్ టూ డిపో మర్యా దపూర్వకంగా కలిశారు. ఇంత కుముందు ఉన్న కృపాకర్ రెడ్డి డిప్యూటీ ఆర్ఎంగా హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. ఇప్పుడు వచ్చిన టువంటి కేశవరాజు భాను కిరణ్ కరీంనగర్ నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గండ్ర దంపతులు



నవతెలంగాణ-శాయంపేట

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శిం చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చదువుకోవాలి అనుకునే వారికీ ఓపెన్ ఇంటర్, ఎస్సెస్సీ ఒక వరం

జెడ్పీహెచ్ఎస్ వేలేరు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గడ్డి శ్రీనివాస్‌తో 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ

నవతెలంగాణ-వేలేరు

నవ తెలంగాణ:మన వేలేరు జడ్పీ స్కూల్లో ఓపెన్ టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ చదివే అవకాశం ఉందంటున్నారు వివరాలు చెప్పండి.

కోఆర్డినేటర్: అవును సార్ మన జడ్పిహెచ్ఎస్ వేలేరు పాఠశాలలో ఓపెన్ ఇంటర్, టెన్త్ క్లాసు అడ్మిషన్స్ తీసుకుంటున్నాం.

నవతెలంగాణ: వివరాలు చెప్పండి

కోఆర్డినేటర్:పాఠశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి లేని వాళ్ల కోసం ఓపెన్ ఇంటర్, టెన్త్ క్లాసు చదవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఓపెన్ టెన్త్ ఇంటర్లో అడ్మిషన్ పొందిన వారు పాఠశాలకు రానక్కర్లేదు. పనిచేసుకుంటూనే చదువుకోవచ్చు.చదువు మధ్యలో మానేసిన వారు అలాగే చదువుకోకుండా పెళ్లయి ఇప్పుడు చదువుకోవాలి అనుకునేవారికి ఇది సువర్ణ అవకాశం.

నవతెలంగాణ: తరగతులు ఏమైనా నిర్వహిస్తారా ?

కోఆర్డినేటర్: అవును దాదాపుగా ప్రతి ఆదివారము సెలవు దినాలలో మన వేలేరు పాఠశాలలోనే తరగతులు నిర్వహిస్తాం. విద్యార్థులకు సబ్జెక్టులపై విషయము పైన అవగాహన కలిగిస్తాం.

నవతెలంగాణ:ఎప్పటి వరకు అవకాశం ఉంది.

కోఆర్డినేటర్ : ఆగస్టు 10 2023 వరకు ఎలాంటి రుసుము లేకుండా చివరి తేదీ ఉండేది. అపరాధ రుసుముతో ఆగస్టు 30వ తారీకు వరకు అవకాశం ఉంది.

నవతెలంగాణ: టెన్త్, ఇంటర్ చదవాలనుకునే వారికి ఏమేమి సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి.



కోఆర్డినేటర్: పదో తరగతి చదవాలనుకునే వారికీ. పుట్టిన తేదీ, స్టడీ సర్టిఫికెట్ లేదా టిసి, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఎస్సీ, ఎస్టీ, బిసీలయితే కులం సర్టిఫికెట్ (వీరికి ఫీజులో తగ్గింపు ఉంటుంది). ఇంటర్మీడియట్ కోసం ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, టెన్త్ క్లాస్ మెమో, కులం సర్టిఫికెట్ (ఎస్సీ, ఎస్టీ, బీసీలకు).

నవతెలంగాణ: పుస్తకాలు మీరు ఇస్తారా ?

కోఆర్డినేటర్: అవును విద్యార్థులకు మేము పుస్తకాలు అందిస్తాం.

నవతెలంగాణ: పరీక్షలు ఎప్పుడు ఉంటాయి?

కోఆర్డినేటర్: పరీక్షలు దాదాపుగా మే నెలలో ఉంటాయి.

నవతెలంగాణ: ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులకు మీరు ఇచ్చే సలహాలు ఏంటి.?

కోఆర్డినేటర్: విద్యార్థులకు చాలా సమయం ఉంది కాబట్టి మాస్ కాపీ మీద ఆధారపడకుండా ఇంటిదగ్గర చక్కగా చదువుకోవాలి. సబ్జెక్టులో డౌట్స్ వస్తే పాఠశాల ఉపాధ్యాయులను సంప్రదించాలి.

నవతెలంగాణ: ఓపెన్ ఇంటర్ అంటే ఓపెన్ టెన్త్ అంటే అంతా చూచిరాతనే అభిప్రాయం ఉంది ఏమంటారు.

కోఆర్డినేటర్: ఇది పూర్తిగా తప్పు కేవలం పాఠశాలకు రానవసరం లేకుండా చదువుకోవడం కోసం ఉద్దేశించినది అంతే తప్ప చూసి రాయడం అనేది సాధ్యం కాదు. ఎక్కడైనా అలాంటివి జరిగినా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. కృతజ్ఞతలు సార్. మరిన్ని వివరాలకు సంప్రదించండి గడ్డి శ్రీనివాస్ 9441939243 అసిస్టెంట్ కోఆర్డినేటర్, జడ్పిహెచ్ఎస్ వేలేరు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే మా మద్దతు

ఆత్మకూర్ మండల ఉద్యమకారులు

నవతెలంగాణ-ఆత్మకూర్

అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కే మా పూర్తి మద్దతు ఉంటుందని ఆయన్ని మూడోసారి కూడా అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే గెలిపించుకుంటామని ఆత్మకూరు మండల ఉద్యమకారులు తెలిపారు.ఆదివారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో ధర్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గెలుపు కు కషిచేసి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మారెడ్డి వారితో మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ..అభివద్ధికి కషి చేస్తానని తెలిపారు.కార్యకర్తలకు ఎలాంటి కష్టమొచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పార్టీ అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందని కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కాలం



సాంబరెడ్డి,పెరుమాండ్ల అనిల్, ఒడ్డేపెల్లి నర్సయ్య,కోటయ్య,గౌని రాజు,మోతె రాజేందర్,పర్శ రాములు,కరివేద సాంబరెడ్డి, దుంకదువ్వ రాజయ్య,పాండవుల సర్వేశం,పాండవుల కిరణ్,వరదయ్య, పర్శ రవీందర్,సాంబయ్య,నాగెల్లి స్వామి, వైస్ ఎంపిపి సుధాకర్ రెడ్డి,వంగాల భగవాన్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే పెద్ది



బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గం లోని ఎంతోమంది ప్రజలు గులాబీ దళంలో చేరుతున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గ అభివద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారని తెలిపారు. ఈ నమ్మకంతోనే ఆదివారం బుధరావుపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పిరినాకి వెంకన్న, చిన్న వెంకన్న, సురేష్, నవీన్, పల్లె మహేష్, నరేష్, నాగుల రమేష్, యాకయ్య, పల్లె లక్ష్మీ జీల్గోజు మదనాచారి లతో పాటు 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నర్సయ్య, పలు గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సభ్యులు, క్లస్టర్ భాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగట్టుగుట్ట వద్ద న్యూసెన్స్ చేసిన వారిపై కేసు నమోదు

'నవతెలంగాణ' ఎఫెక్ట్
ముగ్గురు యువకుల గుర్తింపు
పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేయూ పోలీసు స్టేషన్ పరిధి ఎర్రగట్టుగుట్ట వద్ద ఈ నెల 16వ తేదీ రాత్రి న్యూసెన్స్ చేసిన ముగ్గురిని కేయూ పోలీసులు గుర్తించారు. వారిపై పలు సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే... కేయూ పోలీసు స్టేషన్ పరిధి ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వద్ద ఈ నెల 16వ తేదీన రాత్రి కారులో మద్యం సేవించి వచ్చి మద్యం సీసా రోడ్డుపై పగులగొట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన యువకుల కథనంపై ఈ నెల 18వ తేదీన నవతెలంగాణ దినపత్రికలో ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వద్ద ఆకతాయిల న్యూసెన్స్.. రోడ్డుపై మద్యం సీసాలతో వీరంగం, భయభ్రాంతులతో వణికిపోయిన కాలనీవాసులు అనే అంశంపై ప్రచురితమైన కథనానికి వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ స్పందించారు. వెంటనే సంబందిత కేయూ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్యను ఆదేశించి న్యూసెన్స్ చేసిన ఆకతాయిలను గుర్తించి వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇందుకు తక్షణమే స్పందించి కేయూ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య సంబందిత బీట్ ఎస్సై అజ్మీర సురేష్‌తో పాటు పోలీసు సిబ్బందిని కేసు ఇన్వేస్టిగేషన్ వేగవంతం చేయాలని సూచించారు. వెంటనే కేయూ ఎస్సై అజ్మీరా సురేష్ ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వద్ద న్యూసెన్స్‌కు పాల్పడిన వారిని సీసీ పుటేజీలను పరిశీలించి కారు నెంబర్‌ను గుర్తించి న్యూసెన్స్‌కు పాల్పడిన ముగ్గురిని వెంటనే అదుపులోకి తీసుకొని పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య తెలిపారు.

రెండవ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ- నెక్కొండ

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రెం డవ ఏఎన్ఎం లను షరతులు లేకుండా రెగ్యులరేషన్ చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెక్కొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో చెన్నకేశవులు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ఏఎన్ఎం ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని, కార్మిక సంఘాల ప్రతినిధి బందంతో తెలంగాణ ప్రజా ఆరోగ్య సంచాలకులు శ్రీనివాస్ తో జరిగిన చర్చల్లో ఏఎన్ఎం ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. తక్షణమే న్యాయపరమైనటువంటి రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలన్న ఏకైక డిమాండ్ తో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తుండగా ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు వారి డిమాండ్లన్నిటిని అలసత్వం చేస్తున్నదన్నారు. తెలంగాణలో రాత పరీక్షలు ఎటువంటి షరతులు లేకుండానే రెండవ ఏఎన్ఎంల సర్వీస్ ఆధారంగా తక్షణమే వారిని రెగ్యులరేషన్ చేసి పనికి భద్రత కల్పించాలన్నారు.



చైతన్య యూనివర్సిటీ పరీక్షల ఫలితాలు విడుదల

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కిషన్‌పూర్ లోని చైతన్య (డీమ్డ్ టు బీ) విశ్వవిద్యాలయం యూజీ-2, పీజీ 2,4 సెమిస్టర్, బీటెక్, బీఫార్మసీ, ఎంటెక్, ఎంఫార్మసీ 2 సెమిస్టర్, ఫార్మాడీ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ప్రొఫె సర్ జీ దామోదర్ విడుదల చేశారు. యూజీ 2వ సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 68.58 శాతం, పీజీ 2, 4 సెమిస్టర్ పరీక్షల్లో 89.37 శాతం, బీటెక్, బీఫార్మసీ 2 సెమిస్ట ర్లో 64.86, ఎంటెక్ 2 సెమిస్టర్లో 95 శాతం, ఎం ఫార్మసీ 4వ సెమిస్టర్లో 100 శాతం, ఫార్మాడీలో 74.41 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం రవీందర్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ ప్రొఫెసర్ జీ శంకర్ లింగం , ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ వీ మల్లికార్జున్, ఓఎస్డీ డాక్టర్ కే వీరవెంకటయ్య, అడ్మినిస్ట్రేషన్ డీన్, ప్రొఫెసర్ ఎస్ కవిత, అడ్మిషన్స్ డీన్, ప్రొఫెసర్ ఎస్ సుమ, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎం. జగదీశ్వర్ పాల్గొన్నారు.

ఈనెల 23 ,24న మండల ఎస్జీఎఫ్ క్రీడాపోటీలు

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు ఉన్నత పాఠశాలల మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడాపోటీలు ఈనెల 23 ,24 తేదీలలో జెడ్పిహెచెస్ వేలేరు క్రీడా మైదానంలో జరుగుతాయని మండలవిద్యాశాఖాధికారి అప్పన వెంకటేశ్వర్‌రావు ఒకప్రకటనలో తెలిపారు. 23న బాలురలకు, 24న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. పూర్తి వివరాలకు జెడ్పిహెచెస్ వేలేరు ఫిజికల్ డైరెక్టర్ శ్యామసుందర్‌ను కలవాలని తెలిపారు.

పోయిన చీరల బ్యాగును అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ-హన్మకొండ


మరిచిపోయిన చీరల బ్యాగును తక్షణమే స్పందించి వరంగల్ కమెండ్ కంట్రోలు పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం హనుమకొండ జవహర్ కాలనీకి చెందిన మాలోతు వినోద సౌత్ ఇండియా షాపింగ్ మాల్ హనుమకొండ యందు 30 వేల రూపాయల విలువ గల చీరలను కొనుగోలు చేసి, ఆటో ఎక్కి జవహర్ కాలనీ క్రాస్ రోడ్ వద్ద ఆ చీరల బ్యాగును మర్చిపోయి దిగి ఇంటికి వెళ్ళిపోయింది వారు ఆదివారం ఉదయం 10 గంటలకు కమాండ్ కంట్రోల్ పోలీసులను సంప్రదించగా వెంటనే స్పందించిన కమాండ్ కంట్రోల్ పోలీసులు ఒక గంట వ్యవధిలోనే వెతికి పట్టుకున్నారు. ఎస్సై శ్రావణి,సిబ్బంది ప్రభాకర్ ఏఎస్ఐ, బిక్షపతి , రవీందర్, శ్రీనివాస్, వెంకటరమణ, రామ్మోహన్, అంజాద్ ఖాన్ నరేష్, రాము, కష్ట గార్లు ప్రస్తుతము ఉన్న కొత్త టెక్నాలజీ సహాయంతో సీసీ కెమెరాల ద్వారా,ఆ ఆటోను వెతికి పట్టుకొని, 30 వేల రూపాయల విలువగల ఆ చీరల బ్యాగును సదరు మహిళకు అప్పగించారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాజీపేట

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి కాజీపేట జీఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. కాజీపేట జీఆర్పి ఎస్ఐ చింత పరుశరాములు తెలిపిన వివరాల మేరకు కోమటిపల్లి హసన్పర్తి రైల్వే స్టేషన్ల మధ్య అప్ లైన్ లో నవజీవన్ ఎక్స్ప్రెస్ రైలు బండి కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా ఆత్మహత్య చేసుకుని మరణించిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, మతుడి వయసు అందాజ 20 నుండి 30 మధ్య ఉంటుందని, చామన చాయ రంగు మొహం, తలపై నలుపు రంగు వెంట్రుకలు, నీలం రంగు టీ షర్ట్, బూడిద రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి మార్చరీలో భద్రపరిచినట్లు తెలిపారు. మతుని కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కొరకు కాజీపేట జీఆర్పి పోలీసులను సంప్రదించాలన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఇటీవల భారీ వర్షాలకు జలమయమైన జవహర్ నగర్ కాలనీ లోని వరద బాధితులను ఆదివారం రోజున హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గం సందర్శించి బాధితులను పరామర్శించి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 250 కి పైగా బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించినారు. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు జలమయమైన జవహర్ నగర్ కాలనీ ప్రాంతాన్ని రాష్ట్ర గవర్నర్ తమిలి సై సౌందర రాజన్ వెంటనే సందర్శించి బాధితులకు రెడ్ క్రాస్ పక్షాన నిత్యవసర సరుకులు మరియు హెల్త్ హైజిన్ కిట్స్ అందించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బి.పాపిరెడ్డి, రాష్ట్ర పాలక వర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాసరావు ,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్ ,పోట్లపల్లి శ్రీనివాసరావు, టీ ఎన్ జీ ఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరీ సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, టీ ఎన్ జీ ఓస్ నాయకులు శనిగరపు శ్యాంసుందర్ ,రాజీవ్,విజయ్, శివ మరియు జవహర్ నగర్ కాలనీ బాధ్యులు తమ్మల శోభ రాణి,సునీల్,పులి రాజేష్,రణధీర్,ప్రతాప్, సత్తయ్య మరియు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు ప్యాసింజర్ రైళ్ల రద్దు మరో వారం పొడగింపు

నవతెలంగాణ-కాజీపేట

సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా నడిచే పలు ప్రయాణికుల రైళ్లను రైల్వేశాఖ మరోసారి వారం రోజుల పాటు రద్దును పొడగించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. నేటి 21 వ తేదీ సోమవారం నుంచి మరో వారం రోజుల పాటు ప్రయాణికుల రైళ్ల రద్దును రైల్వే శాఖ పొడిగించిందని రైల్వే అధికారులు చెప్పారు. విజయవాడ- కాజీపేట రైల్వే జంక్షన్ - బలార్ష సెక్షన్ లోని ముఖ్య స్టేషన్లలో జరుగుతున్న థార్డ్ లైన్ ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనులు, కాజీపేట రైల్వే జంక్షన్- సికింద్రాబాద్ సెక్షన్ల ట్రాక్ నిర్వాహణ పనులు పూర్తి కానందున ఈ నెల 21 నుంచి 27 వ తేదీ వరకు పలు ప్రయాణికుల రైళ్లను రైల్వేశాఖ నడిపించడం లేదన్నారు. ఈ రైళ్ల ద్వార ఈ సెక్షన్లల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు గమనించాలని కోరారు. కాజీపేట రైల్వే జంక్షన్ డోర్నకల్, కాజీపేట రైల్వే జంక్షన్ ల మధ్య నడిచే 07753/07754 మెమొ (పుష్పుల్) ప్యాసింజర్ రైలు, వరంగల్ - సికింద్రాబాద్-వరంగల్ల మధ్య నడిచే 07462/07463 (మెమొ) పుష్పుల్ ప్యాసింజర్ రైలు, కాజీపేట రైల్వే జంక్షన్ - సిర్పూర్ టౌన్, బలార్ష - కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే 17003/17004 రామగిరి ప్యాసింజర్ రైలు, భద్రాచలం రోడ్డు - బలార్ష సిర్పూర్ టౌన్ భద్రాచలం రోడ్డుల మధ్య నడిచే 17033/17034 సింగరేణి ప్యాసింజర్ రైలు, కాజీపేట రైల్వే జంక్షన్ - బలార్ష- కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే 17035/17036 (బలార్ష, కాజీపేట) ఎక్స్ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి రూ.17 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో నడవలేని స్థితిలో ఉండి ఇంటికి పరిమితమై పది సంవత్సరాలుగా నరకయాతనను అనుభవిస్తున్నాడు. అతని దీన స్థితిని చూసిన 2001-2002 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు ఎర్ర కుమారస్వామిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.17వేల నగదు ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కుమారస్వామి పోషనార్థం నగదు ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోటి మిత్రున్ని కలిసిన వారిలో పూర్వ విద్యార్థుల ఫౌండేషన్ బ్యాచ్ విద్యార్థులు పిట్టల చిరంజీవి, ఎం.కిరణ్‌కుమార్, మ్యాక సుధాకర్, కిరణ్‌రాజ్, నాగరాజు, సూరిబాబు, రాజు, విజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్, కృష్ణ, రవీందర్, హరిశంకర్ తదితరులున్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జఫర్‌గడ్

ఆదివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలల 1983-1984 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా ఆనాటి స్మృతులను గుర్తు చేసుకున్నా. తరువాత ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నారు ఒకరికి ఒకరు చెప్పు కున్నారు.పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.. ఈ సందర్భంగాతమకు విద్యాబుధులు చెప్పినఉపాధ్యాయులను శాలువాలు మెమొండ్లతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులుపాఠశాలలో తాము చదువుకున్న రోజుల్లోగడిపిన అనుభూతులనుతోటి విద్యార్థులతో పంచుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు సుదర్శన్.సత్యనారాయణకిషోర్ సింగ్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు గురువులనున తీరుకుపూర్వ విద్యార్థులను అభినందించారు.కార్యక్రమానికి పూర్వ ద్యార్థులు లోనే ఉపేందర్, గుంటి శ్రీనివాస్, తాటికాయ యాకయ్య,దీందాల్ సింగ్, శైలేందర్ సింగ్వ, వాసంత లక్ష్మి, నజీమా, ఉత్తమ రెడ్డి, వెంకటనారాయణ, సారంగపాణి, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎర్రబెల్లి గోపాల్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని ఎర్రబెల్లి గోపాల్ రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అవుతాపురం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో పాలకుర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, గ్రామాల అభివృద్ధికి మంత్రి దయాకర్ రావు కృషి చేస్తున్నాడని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బొమ్మెరబోయిన రాజు యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కష్ణమూర్తి, మాజీ ఉపసర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు రేణుక ఎల్లయ్య, అనిల్ యాదవ్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు గద్దల ప్రశాంత్, సోంమల్లయ్య, గద్దల కొమురయ్య, పరమేష్, యాకసోమయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.


కేసముద్రంలో రద్దయిన రైళ్లను పునర్దించాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రయాణికుల సౌకర్యం కోసం రైళ్లను పునరుద్ధరించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మాస్టర్‌కు మెమోరాండం సమర్పించనైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, కేసముద్రంతోపాటు ఇతర మండలాల చుట్టుపక్క గ్రామాల నుండి వందలాది మంది ప్రయాణికులు కేసముద్రం రైల్వేస్టేషన్ నుంచి సుదూర ప్రాంతాలకు రైళ్ల ద్వారా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారన్నారు. దేశమంతా కరోనా మహమ్మరి విజంభిస్తున్న సమయంలో మచిలీపట్నం, మణుగూరు, పద్మావతి తదితర ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగులను తొలగించడం జరిగిందన్నారు. దాదాపు ఆరు నెలల క్రితం నుంచి కేసముద్రం రైల్వే స్టేషన్లో పద్మావతి ఎక్స్‌ప్రెస్, షిరిడి ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌కు రైల్వే శాఖ అనుమతి ఇవ్వడం జరిగింది. ఆరు నెలల అనంతరం ప్రస్తుతం హాల్టింగ్‌ను ఉన్నఫలంగా రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. అంతేకాక పేద, మధ్యతరగతి, సాధారణ ప్రయాణికులు అతి తక్కువ రైల్వే చార్జీలతో ప్రయాణం చేసే సింగరేణి, పుష్ పుల్ ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారని, వారానికి ఒకసారి రైళ్ల రద్దు గడువును పొడగిస్తూ రెండు నెలలు దాటిన నేటికి పునరుద్ధరించలేదన్నారు. ప్రతిరోజు సాధారణ ప్రజలు పయనించే సింగరేణి, పుష్ పుల్ ప్యాసింజర్ రైళ్ల రద్దుతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు స్పందించి తాత్కాలికంగా రద్దు చేసిన సింగరేణి, పుష్ పుల్ ప్యాసింజర్ రైళ్ల ను పునరుద్ధరించాలని అదేవిధంగా కొత్తగా హాల్టింగ్ కల్పించి, తొలగించిన షిరిడి, పద్మావతి (అప్) ఎక్స్ ప్రెస్ రైళ్లకు తిరిగి కేసముద్రంలో హాల్టింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు దయాకర్, వసంతరావు, నాగరాజు, దన్నసరి ఉపసర్పంచ్ వెంకన్న, అయూబ్ ఖన్, ఎండి నవాజ్, వెంకట్ రెడ్డి, రషీద్ ఖాన్, నరేష్ , మశాడి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, జలంధర్, దాస్యం లక్ష్మణ్, కత్రేవుల సతీష్, సత్యానందం, సెవల్, రగడ, యువజన కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్, పాణి, అజిత్ రెడ్డి, ముజ్జు, హరికృష్ణ, సుమన్ యశ్వంత్ గౌడ్,పాల్గొన్నారు.

కేసీఆర్ హామీలన్నీ మోసపూరితమే : కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమైనవని, ప్రజలను మోసం చేయడంలో కూడా ఆయన వ్యూహాత్మకంగా ముందుకు పోతారని, జనగామ జిల్లా కాంగ్రెస్ నేతలందరినీ కలుపుకొని అందుబాటులో ఉంటానని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం అమలులో ఇంటింటికి నల్ల కనెక్షన్ పథకం పేరుతో ప్రజలను మోసం చేశారని, పథకం అమలు కంటే ముందే గతంలో ఉన్న ప్రభుత్వాల కాలంలోనే గ్రామాల్లో ఒహెచ్ ఎస్ఆర్‌లు, నల్ల కలెక్షన్లు ఉన్నాయని తెలిపారు. నిత్యము ప్రజలు నీళ్లను కొనుగోలు చేసుకునే దౌర్భాగ్యం రాష్ట్రంలో ఉందని, ఏరికోరి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు లేవని, నిరుద్యోగం పెరిగిపోతుందని, కేజీ టు పీజీ విద్య అమలులో లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచరులకు అనురాగ్ వంటి ప్రైవేటు యూనివర్సిటీలను పట్టబెడ్డారన్నారు. విద్యను వ్యాపారంగా మార్చుకొని సంపాదించిన డబ్బుతో ఎమ్మెల్సీ అయిన అధికార పార్టీ నాయకుడు ఇప్పుడు ప్రభుత్వంలో ఆర్థికంగా చితికిపోయిన అమాయకులైన నాయకులకు డబ్బు ఆశ పెడుతూ శాసనసభలో అడుగు పెట్టేందుకు పన్నాగాలు చేస్తున్నారన్నారని, రెండు పర్యాయాలు ఎమ్మెల్సీ పదవి పొందినప్పటికీ జనగామ ప్రాంతానికి ఆయన చేసింది ఏమీ లేదని, ఆయనకు జనగామ నియోజకవర్గంలో పరాభవం తప్పదని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అటకెక్కిందని, దళితులకు మూడెకారాలు కూడా ఎప్పుడూ మర్చిపోయారని ఆరోపించారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ మాట తప్పిన మోసగాడని పేర్కొన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. త్వరలోనే మండల, పట్టణ, పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను నియమిస్తామని, ప్రస్తుతం కొంతమంది చెప్పుకుంటున్న పదవులను లెక్కలోకి తీసుకోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు ఉడత రవి, జిలల్లెల సిద్ధారెడ్డి, బొట్ల నర్సింగరావు, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

గోగుల యాదగిరి మరణం పార్టీకి తీరని లోటు

సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండల కేంద్రంలోని మంచిపుల గ్రామానికి చెందిన భూ పోరాట నాయకులు సిపిఎం సభ్యులు గోగుల యాదగిరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మరణించిన గోగుల యాదగిరి భౌతికాయం పైన ఎర్రజెండా కప్పి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు మరణం మంచిపుల గ్రామా భూ పోరాటానికి తీవ్ర లోటానివారన్నారు. భూ పోరాటంలో యాదగిరి పాత్ర మరువలేదని సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలన్నారు. ఇండ్ల స్థలాల కోసం జరిగే అటువంటి పోరాటంలో యాదగిరి ముందుండేవారని వారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు పోరాటం ఆపకూడదన్న వారి మాటలు స్ఫూర్తిగా తీసుకొని పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య మబ్బు ఉప్పలయ్య, హత్యా బేగం సుల్తానా, మండల అధ్యక్ష కార్యదర్శులు కాకర్ల బాబు, బాణాల వెంకన్న, దండంపెల్లి సోమన్న, కాకర్ల రమేష్, బాబు, పద్మ, పడమటిరెడ్డి మహేందర్, సుజాత, నందు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

కులవృత్తులను ప్రోత్సహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ అందరికీ సమానంగా అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తున్న గొప్ప సీఎం కెసిఆర్ అని - ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిసి బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని 300 మంది బిసి కుల కులవత్తుల లబ్దిదారులకు బిసి సంక్షేమ శాఖ అధికారులతో కలిసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తుంది అని రాబోయే కాలంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లోకి వచ్చి అసత్య ప్రచారాలు చేసే సమయం వచ్చిందని వారిని తిప్పికొట్టి సీఎం కెసిఆర్ సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పిఎసిఎస్ చైర్మన్‌లు, భారాస నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి























నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగే శ్వరరావు, కల్వల గ్రామ సర్పంచ్ సీనియర్ నాయకులు ఘంట సంజీవ్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బండారు దయాకర్, వసంతరావు, నాగరాజు, దన్నసరి ఉపసర్పంచ్ వెంకన్న, అయూబ్ ఖన్, ఎండి నవాజ్, వెంకట్ రెడ్డి, రషీద్ ఖాన్, నరేష్, మశాడి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, జలంధర్, దాస్యం లక్ష్మణ్, కత్రేవుల సతీష్, సత్యానందం, సెవల్, రగడ, యువజన కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్, పాణి, అజిత్ రెడ్డి, ముజ్జు, హరికృష్ణ, సుమన్ యశ్వంత్ గౌడ్ పాల్గొన్నారు.

నరసింహులపేట : భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కేంద్రంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దనాగారం స్టేజి సర్పంచ్ సోమిరెడ్డి, ఉపసర్పంచ్ అనిల్, రాజేందర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, పల్లెల శ్రీనివాసరావు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ, ఉప్పలయ్య, మల్లయ్య, మధుకర్ రెడ్డి, మహబూబ్ ఖాన్, అనిల్ నాయక్, పర్శ రాములు, రమేష్, శ్రీనివాస్, రాజేందర్ నాయక్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు దస్రు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న గౌడ్, కిసాన్ సెల్ పిఎస్ఎస్ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు లింగారెడ్డి, బూత్ క్లస్టర్ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు అల్వాల శ్రీనివాస్, దోమల యాదగిరి, గౌని యాదగిరి, ఉపేందర్ గౌడ్, గుండాల బిక్షం, ఎరనాగి రమేష్, కాంగ్రెస్ శ్రేణులు అనిల్ కుమార్ యాదవ్, యాకన్న, లింగన్న యాదవ్, మధు, కొంపల్లి యాకన్న, రమేష్, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ఆ పార్టీ జిల్లా నాయకుడు వల్లబోజు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం ఘనంగా జయంతి వేడుక ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరకుంట్ల మౌనేందర్, కిసాన్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, మైనార్టీ నాయకులు ఎండి మౌలానా, యూత్ నాయకులు వర్రె అశోక్, జేల్లా మురళి, ఆకుల కొమురెల్లి, సట్ల యాకయ్య ఆకుల నరసయ్య, బిట్ల రామయ్య, వరిపెల్లి యాకయ్య పాల్గొన్నారు.

పెద్దవంగర : దివంగత రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, ఓరుగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్,ఎస్సీసెల్ అధ్యక్షుడు ఈదురు సైదులు, సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్, కుందూరు మదన్మోహన్ రెడ్డి, దుంపల శ్యామ్, రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా బానోత్ నాయక్, కనుకుంట్ల నరేష్, పన్నీరు వేణు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్, యూత్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, రంగు అశోక్, రామ్ చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : మాజీ మంత్రి, టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, ఓబిసి నాయకులు మల్లేశం, జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ నాయకులు ఎండి మాజీదు తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని, భారత దేశానికి కంప్యూటర్ ను పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగరావు, ఉడుత రవి, జిల్లెల సిద్ధారెడ్డి, శ్రీనివాస్, లీగల్సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఐటి రంగాన్ని పరుగులు పెట్టించి దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిన మహను బావుడు, యువతే దేశానికి ఆదర్శం యువతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని 21 సంవత్సరాల ఓటు హక్కును 18 సంవత్సరాలకి హక్కును కల్పించిన నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, గ్రామశాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, కిసాన్ మండల అధ్యక్షులు లింగయ్య, రాసమల్ల నాగేశ్వర్ రావు, నద్దునూరి లింగయ్య, గౌరీశెట్టి వెంకన్న, శ్రీధర్, బండి యాదగిరి, సాంబశివరావు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, శ్రీ రాములు, తిరుమల సుధాకర్ రెడ్డి, భూక్యా సీత్యా, ఎల్లయ్య, కంకటి నారాయణ, వీరన్న, ఠాగూర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రులుగా చేసిన సేవలు చిరస్మరణీయమని, భారతదేశం కోసం త్యాగం చేస్తున్న కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి, జిల్లా నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, మేకల కుమార్, కాందాడి అశోక్ రెడ్డి, కాందాడి అచ్చిరెడ్డి, తూనం శ్రావణ్, దీకొండ మధు, సుంచు సంతోష్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎస్ఎస్‌యూఐ నియోజకవర్గం నాయకులు బసనపోయిన రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అభిరామ్, ఎడ్ల వెంకటరెడ్డి, చింటూ, రాయపల్లి రాజు, జలగం రామ్మూర్తి గౌడ్, కల్లూరి కుషాల్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్‌! జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ మున్సిపాల్ వార్డ్ కౌన్సిలర్ పోతురాజు రాజు ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఐటి విప్లవానికి ఆద్యులు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి , ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా దల్ సింగ్ నాయక్,ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్, కేకేసీ జిల్లా అధ్యక్షులు సల్వాది దిలీప్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి సురుగు రంగయ్య, వార్డ్ కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి, శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి జిన్నేటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గార్లపాటి సాయి, జిలుగుల భాస్కర్, నల్లమాస వెంకన్న, బెల్లంకొండ శ్రీనివాస్, కొత్త ఇంద్రారెడ్డి, కొరవి లింగస్వామి, సంపంగి రామచంద్రు, సుదర్శనచారి, పాపయ్య చారి పాల్గొన్నారు.

భారతదేశానికి సాంకేతిక దిశా నిర్దేశం చేసిన రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం అని మహబూబాబాద్ జిల్లా అర్బన్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఘణపురం అంజయ్య అన్నారు. అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రాజీవ్ గాంధీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి అందరికీ కేకును పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, జిల్లా నాయకులు రాంశెట్టి వీరేందర్, ప్రసాద్ నాయక్, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు వంశీ నాయక్ పాల్గొన్నారు...

గార్ల : దేశ ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకవచ్చి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవ చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయసాధన కొరకు కృషి చేయాలని మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపిటీసి గుండె బోయిన నాగమణిలు అన్నారు. మండలంలోని తీర్లాపురం గ్రామ చౌరస్తాలో ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 79వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండా వెంకట రెడ్డి, విగ్రహ దాత జర్పుల లచ్చిరామ్, మండలయువజన అధ్యక్షులు గుగులోత్ శ్రీను,నాయకులు గంగ, పృథ్వి రాజ్, నాగరాజు, నవీన్, రాంకుమార్, సుమన్, విజయ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలుపరిచిన ఘనత రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మనోహర్, వంశీ, రమేష్, రవీందర్, ఉప్పలయ్య, వెంకన్న, రవి పాల్గొన్నారు.


రైతాంగ హామీలను అమలు చేయకపోతే పతనం తప్పదు : ఏఐకేఎంఎస్



నవతెలంగాణ-బయ్యారం

సాయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కేయం) ఇచ్చిన ఎలుపులో భాగంగా ఆదివారం మండలంలోని కారు కొండ, లక్ష్మీపురం,కొత్తగుంపు, గ్రామాలలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మలిదశ రైతాంగ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపు నిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం అనేక కష్టనష్టాలకు గురవుతూ సంవత్సరానికి పైగా ఉద్యమాన్ని కొనసాగించిన ఫలితంగా మోడీ సర్కార్ రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మిలిటెంట్ రైతాంగ పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రుణమాఫీ పథకాన్ని నేటి వరకు ఉన్న రైతుల మొత్తం రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం రైతాంగం ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడుగు వెంకన్న, కల్తి పోషాల్, భద్రయ్య, పాపయ్య, నాగభూషణం, పొడుగు ముతేష్, కుంజ పుల్లన్న, పడిగా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రావూజీ ఆశయ సాధన కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



నవతెలంగాణ-గార్ల

గిరిజనులు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి తుది శ్వాస వరకు పోరాడిన రావూజీ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఇస్లావత్ రావూజీ 20వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురం తండా క్రాస్‌రోడ్డులోని రావూజీ స్థూపం వద్ద ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావూజీ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ బుద్ధారం ప్రాంతంలో గిరిజనులు, దళితులు, అట్టడుగు వర్గాల ప్రజల కు సాగుభూమి, ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో రావూజీ పాత్ర మరువలేనిదన్నారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొని ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీని బలోపే తం చేయడానికి ఎనలేని కృషి చేశారని చెప్పారు.నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం కోసం పరితపిస్తూ ప్రజలకు అండగా నిలిచిన రావూజీని కాంగ్రెస్ గుండాలు అ త్యంత దారుణంగా హత్య చేశారని కాంగ్రెస్ గుండాలు చంపింది రావూజీ దేహాన్ని మాత్రమే అని, రావూజీ ఆశయాలను కాదనే స్పష్టం చేశారు. రావూజీ ఆశయ సాధన కొరకు సిపిఎం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని,రావూజీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, జిల్లా, మండల నాయకులు భూక్య హరి, యం.గిరిప్రసాద్, బి.లోకేశ్వరావు, జి.శ్రీను, వి. మోహన్, ఐ.సంతు,రాము,మౌలానా,గిరిజన సంఘం మండల కార్యదర్శి యం.శాంతి కుమార్, రావూజీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ సీతామహాలక్ష్మి పరామర్శ



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని వావిలాల గ్రామా ఎంపీటీసీ ఆమని భర్త అయిన మంగ్య నాయక్ అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతూ ఖమ్మంలోని ప్రశాంతీ హాస్పటల్లో చికిత్స పొందుతుండగా హాస్పటల్‌కివెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు డా, సీతామహాలక్ష్మీ తెలిపారు. అనంతరం మహబూబాద్ జిల్లా ఆర్టికల్చర్ జీడి సూర్యనారాయణ కూతురు వివాహము ఖమ్మంలోని వివిసి కళ్యాణమండపంలో వివాహం జరుగుతుండగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, మునిగిల వీడు సర్పంచ్ నల్లని నవీన్‌రావు,సుమన్‌మండల ఆర్టికల్చర్‌అధికారిరాకేష్ పాల్గొన్నారు.

గుండెపోటుతో సీపీఎం సానుభూతి పరుడు మృతి



నవతెలంగాణ-గార్ల

గుండెపోటుతో సిపిఎం సానుభూతి పరుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొత్త లింగారెడ్డి(57) గుండె పోటుతో గోపాలపురం గ్రామంలోని తనస్వగృహంలో మరణించారు. లింగారెడ్డి వామపక్ష భావాలతో సిపిఎం పార్టీలో మండల కమిటీ సభ్యునిగా,గ్రామ శాఖ కార్య దర్శిగా పని చేస్తూ న్యూడెమోక్రసి పార్టీ అరాచకాలకు ఎదురొడ్డి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ విస్తీర్ణకు దోహదపడ్డారు. మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించిన లింగారెడ్డి, రైతులు, వ్యవసాయ కూలీలు, అట్టడుగు వర్గాల సమస్యలపై సిపిఎం అధ్వర్యంలో పోరాటాలు నిర్వహించారు. లింగారెడ్డి కొన్ని అనివార్య కారణాల వలన సిపిఎం పార్టీకి గత కొన్ని సంవత్స రాలుగా దూరంగా ఉంటూ సిపిఎం పార్టీ సానుభూతి పరుడుగా ఉంటున్నారు. లింగారెడ్డి చివరి కోరిక మేరకు కుటుంబ సభ్యుల అంగీకారంతో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్,జిల్లా, మండల నాయకులు కె.కవిత, బి.హరి, యం.గిరిప్రసాద్, కె.ఈశ్వర్ లింగం, ఐ.గోవింద్, వి.వెంకటేశ్వర్లు, కె.సత్యవతి, మాజీ ఎంపిటీసి టి.వెంకటరమణ, ఉప సర్పంచ్‌లు బి.ఉపేందర్ రెడ్డి,సిహెచ్. ఎల్లయ్య, బి.లోకేశ్వరావు, జి.అశోక్, టి.నవీన్, రామారావులతో కలిసి లింగారెడ్డి మృతదేహం పై ఎర్ర జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. లింగారెడ్డి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి ని తెలిపారు.

ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీలు నివాళులు

లింగారెడ్డి మృతదేహం పై గోపాలపురం, పినిరెడ్డిగూడెం సర్పంచ్‌లు భూక్య భారతీ,నూనావత్ జ్యోతి,ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, గంగావత్ లక్ష్మణ్ నాయక్, పి. రాధాకృష్ణ, సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్,న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జడ సత్యనారాయణ,కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డిలు పూలమాలలతో నివాళులు అర్పించారు. న్యూడెమోక్రసి పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

పాలకుర్తిలో ఝాన్సీ రెడ్డి గెలుపు ఖాయం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్



నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని చెర్లపాలెం వాస్తవ్యురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి అమెరికా వదిలి పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి వచ్చిందన్నారు. ఆమె అమెరికాలో ఉన్నప్పటికినీ సుదీర్ఘకాలంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఒకే దఫా రూ.2 లక్షల రుణమాఫీ, రైతులకు ఎకరానికి 'రైతు బంధు' కింద రూ.15వేలు, కౌలు రైతులకు బ్యాంకుల నుంచి పంట రుణాలు అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. పొలం లేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందించి ఆదుకుంటుందని చెప్పారు. గూడు లేని పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో నాయకులు ప్రజల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, ఓరుగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదురు సైదులు, సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్, కుందూరు మదన్మోహన్ రెడ్డి, దుంపల శ్యామ్, రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా బానోత్ నాయక్, కనుకుంట్ల నరేష్, పన్నీరు వేణు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్, యూత్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, రంగు అశోక్, రామ్ చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్ చీటూరు గ్రామ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని చీటూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీ ఎన్నికల మండల అధ్యక్షుడు సందెన రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. నూతన ఎంఆర్‌పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్ర ప్రవీణ్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధి ఎర్ర అజయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గడ్డం ఉదయ్ కిరణ్ మాదిగ, ఉపాధ్యక్షులు వాతల వరుణ్ మాదిగ, పసుల అక్షయ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ చిటూరు గ్రామ కమిటీ, గ్రామ అధ్యక్షులు వాతల రాము మాదిగ, అధికార ప్రతినిధి ఎర్ర సన్నీ మాదిగ, ప్రధాన కార్యదర్శిగడ్డం అన్వేష్ మాదిగ, ఉపాధ్యక్షులు గడ్డం యశ్వంత్ మాదిగ, పసుల నాగబాబు మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

నవతెలంగాణ-మట్టెవాడ

ఓరుగల్లు ఇలవేల్పు చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారి దేవస్థానాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర శర్మ సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తికి కార్యనిర్వహణ అధికారి శేషు భారతి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతి, ఆదిశంకరాచార్యులను దర్శించుకున్న పిమ్మట గర్భగుడిలో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయనకు వేద పండితుల ఆధ్వర్యంలో మహా మండపంలో మహా ఆశీర్వచనం చేసే శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ విజయ్, పురోహితులు నాగరాజు శర్మ రాము తదితరులు పాల్గొన్నారు.

కొండా సురేఖకు పద్మ జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ - పర్వతగిరి



మాజీ మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట సీనియర్ నాయ కురాలు తొర్రి పద్మ దంపతులు కొండా సురేఖ నివాసంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇష్టారాజ్యంగా రోడ్ల పై పార్కింగులు

పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని ఆగ్రోస్ ఫెర్టిలైజర్ షాప్ ముందు రోడ్డుపై డీసీఎం ను పార్కింగు చేయడం తో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.ఇలా ప్రతీ రోజు ఎవరో ఒకరు వారి వారి దుకాణాల ముందు పార్కింగులు చేయడం,అలాగే రోడ్డు డివైడర్ వల్ల ఇరుకుగా వుండి వాహన చోదకులు,నడిచి వెళ్లే పాధాచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇక ప్రధాన రహదారుల పై అల్లూరి సీతారామరాజు సెంటర్,ఆర్టీసి బస్టాండ్ ముందు వైన్స్ లు ఉండటం వల్ల మందు బాబులు ఇష్టారాజ్యంగా గా షాపుల ముందే వారి ద్విచక్ర వాహనాలను నిలపడం తో రాకపోకలకు ఇబ్బంది కల్గుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ప్రజల సౌకర్యార్థం హెచ్చరికలు జారీ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎల్లాపూర్ యాదవులపై ఎమ్మెల్యే చిన్న చూపు తగదు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎల్లాపూర్ యాదవులపై ఎమ్మెల్యే చిన్న చూపు తగదని యాదవ మహాసభ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వంగ రమేష్‌యాదవ్ అన్నారు. ఎల్లా పూర్ గ్రామంలో యాదవ మహాసభ సమావేశం గ్రామ అధ్యక్షులు భాష బోయిన సారయ్యయాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్లా పూర్ గ్రామంలో అత్యధిక జనాభా యాదవులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు గుప్పించి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తన సంపాదనే తప్ప యాదవుల అభివృద్ధికి ఎలాంటి పనులు చేయలేదని దుయ్యబట్టారు. యాదవ కమ్యూనిటీ హాల్ కొరకు ఎన్నోసార్లు విన్నవించినా ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదన్నారు. మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించు కొని గెలిచిన ఎమ్మెల్యే రమేష్ యాదవులకు తెలంగాణ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు గొర్రెలు ఇప్పించలేకపోయారన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో చాలా గ్రామాలకు గొర్రెల పంపిణీ పథకం అమలు జరిగిందని ఎల్లాపూర్‌లో ఇప్పటికీ యాదవులు గొర్రెల పెంపకం వత్తిగాజీవిస్తున్న సంగతి ఎమ్మెల్యేకి తెలిసినప్పటికీ ప్రభుత్వ పథకాలు అందించక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి యాదవులకు యాదవ కమ్యూనిటీ హాల్‌తో పాటు ప్రతి యాదవ కుటుంబానికి గొర్రెల పంపిణీ చెప్పట్టకుంటే వచ్చే ఎన్నికల్లో యాదవుల సత్తా ఏమిటో తెలంగాణ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు చూపించ గలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాషబోయిన కుమారస్వామి యాదవ్, భాషబోయిన కొమురయ్యయాదవ్, భాషబోయిన ఐలయ్యయాదవ్, దేవన బోయిన రాంబాబుయాదవ్, యాదవ యూత్ అధ్యక్షులు గంద్రకోట కుమారస్వామియాదవ్, భాషబోయిన రాజన్‌బాబుయాదవ్, బాషబోయిన ప్రవీణ్‌యాదవ్, సల్ల నరేష్‌యాదవ్, భాషబోయిన రాకేష్‌యాదవ్, భాషబోయిన ఆకాష్‌శర్మ, భాషబోయిన సురేష్‌యాదవ్, భాషబోయిన సాంబరాజుయాదవ్, తదతరులు పాల్గొన్నారు.

పేద ప్రజల భూములు అమ్మడం ఏమిటి

సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు



నవతెలంగాణ-ధర్మసాగర్

పేద ప్రజల ప్రభుత్వ భూములు అమ్మకాలు చేయడం ఏమిటని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం మండలంలోని విలీన గ్రామమైన ఉనికి చర్ల గ్రామంలో ప్రభుత్వ భూమి దాదాపు 136 ఎకరాల భూమిలో మొదటి దశగా 56 ప్లాట్లకు వేలం పాటలు నిర్వహించడాన్ని వారు పూర్తిగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆ గ్రామంలో నిర్వహించే వేలం పాటలు నిర్వహించొద్దని నిరుపేదలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు ప్రభుత్వ భూముల జోలికి పోయిన దాఖలు లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బంగారు తెలంగాణ తీర్చిదిద్దుతామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ భూములకు ఎకరాకు 100 కోట్ల చొప్పున అమ్మి వేసి,ప్రజల ధనాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని దుయ్యబట్టాలి. అర్హులైన నిరుపేదలు ఇల్లు లేక అల్లాడుతుంటే ప్రభుత్వం సొమ్ము చేసుకోవడానికి ఎన్నికల ముందు ప్రభుత్వ భూములను అమ్మడం దేనికి సంకేతమని హేళన చేశారు. రాష్ట్రం సిద్ధించక ముందు దళితుడికి మూడెకరాల భూమిని అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను చెప్పిన మాటలను మరిచిపోయి ఎన్నికలు సమీపిస్తుండడంతో నిరుపేదలైన దళితుల భూములను బలవంతంగా లాక్కుని వేలంపాటలు నిర్వహించడం ఎంతవరకు సబబు అని హెచ్చరించారు. అంతేకాకుండా పోలీసుల అంగ బలంతో ఉక్కు పాదాన్ని మోపడం వారి నిరంకుశత్వం పాలనకు అద్దం పడుతుందని ఆరోపించారు. నిరుపేద ప్రజలు అర్ధ ఇండ్లలో కిరాయిలు కట్టలేక నానా ఇబ్బందులకు ఈ క్రమంలో వద్దులు కిరాయిలలో చనిపోతే కనీసం దహన సంస్కారాలు ఇంటి యజమానులు చేయలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీని దష్టిలో పెట్టుకొని పేద ప్రజలైన ఇల్లు లేని నిరుపేదలకు కనీసం ఇలాంటి భూములలో 60 గజాల భూమిని ఏర్పాటు చేసి డబుల్ బెడ్ రూమ్ నిర్మించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం స్థానిక సీఐ శ్రీహరి రావు సంఘటన స్థలానికి చేరుకొని వారిని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కమిటీ సభ్యులు గోల్కొండ కుమార్,లింగయ్య కార్యకర్తలు,దళితులు,నిరుపేదలు తదితరులు దాదాపు 150 మంది నీ అరెస్టు చేయడం జరిగింది.

ఆర్య వైశ్యులు అంటేనే సేవకు పెట్టింది పేరు

కరోనా వరదల్లో చేసిన సేవే నిదర్శనం

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-మట్టెవాడ

వ్యాపార సామ్రాజ్య విస్తరణతో పాటు దాతత్వం, దయాగుణం సేవ చేసే తత్వం ఆర్యవైశ్య మిత్రులకు ఉంటుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.ఆర్యవైశ్య మిత్రబందం ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం స్టేషన్ రోడ్డు లోని రాధాకష్ణ గార్డెన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఆర్యవైశ్య మిత్రబందం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా దుబ్బ శ్రీనివాస్,కార్యదర్శి గార్లపాటి నాగేంద్ర బాబు,కోశాధికారి దొడ్డ మోహన్ రావు, 250మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయగా నూతన సభ్యులకు కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ కరోనా వరదలు ఆర్య వైశ్య బందం ముందుడి సేవ కార్యక్రమాలు చేసిందనీమానవ సేవే, మాధవ సేవ అని పని చేసే వాళ్ళు వైశ్యులు అని అన్నారు.తెలంగాణ సర్కారు వైశ్యులకు ప్రాధాన్యత కల్పించి పదవులు ఇచ్చిందనీ తాను తూర్పు నియోజకవర్గంలో కార్పొరేటర్ గా అవకాశం కల్పించనని గుర్తు చేస్తూ ఆర్య వైశ్య మిత్ర బందం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించరని భవిష్యత్ లో మరింత గొప్పగా నిర్వహించాలని అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని ప్రజలందరికీ తాను అండగా ఉంటానని ఆర్యవైశ్యులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు.దేశాయిపేటలో తోళ్ల పరిశ్రమ అంతరించి పోతుంటే చోద్యం చూసారనీ కానీ కేసీఆర్ పెద్ద మనసుతో మన తలాపున సంగం మండలంలో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి ఇప్పటికి మూడు కంపెనీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తెలంగాణ కోసం కొట్లాడిన తనకు ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయ్యాను.వైశ్యులు గొప్పగా ఎదగాలనీ తెలంగాణ ఏర్పాటు అయ్యాక తాను ఎమ్మెల్యే అయ్యాక నియోజకవరగంలో రోడ్లు అన్ని



బ్రహ్మాండంగా మార్చాము అంతర్గత సిసి రోడ్లు పూర్తి దిశగా సాగుతున్నాం అని అన్నారు. 200కోట్లతో భద్రకాళి బండ్ అభివద్ధి చేస్తున్నాం. ఒక్క సారి అవకాశం కల్పిస్తే ప్రజల అభ్యున్నతికి కషి చేస్తున్నా అన్న ఆయన వచ్చే ఏడాది కంపెనీలు తెచ్చి ఈ నియోజకవర్గ బిడ్డలకు ఉపాది కల్పిస్తాం వైశ్య కార్పొరేషన్ విషయంలో ప్రభుత్వం దష్టి సారిస్తున్నదనీ దేశాయిపేటలో ఆర్యవైశ్య మిత్ర బందం వాసవి క్లబ్ కు సంయుక్తంగా 500 గజాలు,25 లక్షల రూపాయలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు .వరంగల్ ఎమ్మెల్యే మాట ఇస్తే అది శాసనమేనన్నారు.నిరుపేద వైశ్యులకు గహలక్ష్మీ,డబల్ బెడ్ రూమ్ లో ప్రాధాన్యత కల్పిస్తానని అన్నారు. ఈ నియోజకవర్గం గొప్పగా అభివద్ధి చెంది వెలుగులు వెలగడానికి కేసీఆర్ నాయకత్వంలో,కేటిఆర్ మార్గనిర్దేశంలో ముందుకు పోతున్నమని అన్నారు.ఈ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరు వరంగల్ తూర్పు అభివద్ధి పై చర్చ పెట్టాలనీ అందరికీ కడుపులో పెట్టుకొని కాపాడుకునే జిమ్మేదారి తనదని ప్రజలకు అన్నమాట నిలబెట్టుకున్నప్పుడే ప్రజనాయకుడు అవుతాడనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందే కల్పన నవీన్,పోకల చందర్,ఆర్టీఏ మెంబెర్ గోరంట్ల మనోహర్, బిఆర్ఎస్ నాయకులు దాచపల్లె సీతారాం ముఖ్య నాయకులు హాజరయ్యారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





నవతెలంగాణ-వర్ధన్నపేట

ఐటి రంగములో విప్లాత్మకమైన మార్పులు తీసుకొచ్చి దేశములో సాంకేతిక విప్లవానికి, నాంది పలికిన భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ గ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు.వెంకటయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివద్ధి చేసిన ధవతార ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన మహనీయుడు అన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అన్నారు.ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థయిగా నిలిచిపోయారు అని అన్నారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్ సమ్మెట సుదీర్, పట్టణ ప్రదాన కార్యదర్శి కొండేటి బాలకష్ణ, యూత్ జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్, జిల్లా నాయకులు అనిమి రెడ్డి రామచంద్ర రెడ్డి, ఎస్సీ విభాగం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జం పాపారావు, ఎస్సీ విభాగం మండల కో కన్వీనర్ చేదల శోబాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్:

భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి భారతదేశాన్ని అభివద్ధి బాటలో నడిపించిన స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం గీసుగొండ మండలం కొనయమాకుల స్టేజి వద్ద రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం జిల్లా నాయకులు చాడా కొమరారెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని..స్వర్గీయ రాజీవ్ గాంధీ సమసమాజ స్థాపన కోసం చేసిన కషి ఎప్పటికి మరువలేనిదని అన్నారు. ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది రాజీవ్ గాంధీనే అని గుర్తు చేసారు. గ్రామాల అభివద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కషి చేశారని,ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కషి ఫలితమే అన్నారు. అభివద్ధి కోసం ఆఖరు రక్తపు బొట్టు వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించారన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూసం రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారం స్వామి,మండల యూత్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్,రహీమ్,రాజేశ్వరరావు, సుభాష్,అభిలాష్,నరేష్,వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఐ పి ఎస్,డివిజన్ కాంగ్రెస్ నేత కె ఆర్ నాగరాజు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్, ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, కల్లెడ సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, దేవరాజ్ ,చరణ్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, రాజు, రామారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా:

సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే విధంగా పునాదులు వేసింది రాజీవ్ గాంధీ రాజీవ్ గాంధీభారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి, ఎం.జి.ఎం కూడలి వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి మరియు ట్రైలర్ స్ట్రీట్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ బాధ్యులు నమిండ్ల శ్రీనివాస్,జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, కూర వెంకట్, గుంటి స్వప్న, పల్లకొండ సతీష్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు కన్వీనర్ పులిరాజు సీనియర్ నాయకులు తౌటం రవీందర్, మహమ్మద్ అంకుష్, నల్ల సత్యనారాయణ, కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నడికుడ:

నవ భారత నిర్మాత, భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా టీపీసీసీ సభ్యులు పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసారు.. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి డా.మలహాల్ రావు, మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నడికూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్ల నవీన్, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత-మల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, మండల వైస్ ప్రెసిడెంట్ బొట్ల రవీందర్, మండల సీనియర్ నాయకులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్, నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట:

దేశానికి దిశా నిర్దేశం చూపిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని, దేశ చరిత్రలో ఆయన చెరగని ముద్ర వేశారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాలబుచ్చిరెడ్డి అన్నారు. భారత మాజీ ప్రధాని, నవభారత నిర్మాత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు నిమ్మల రమేష్, ప్రధాన కార్యదర్శిలు చిందం రవి, వలి హైదర్, రఫీ, నాయకులు కుక్కల బిక్షపతి, మారపల్లి రాజు, బాసాని మార్కండేయ, నరేష్ రెడ్డి, వీరన్న, ఏరుకొండ శంకర్, రియాజ్ పాల్గొన్నారు.

నెక్కొండ:

నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షులు బక్కి అశోక్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కుసుమ చెన్నకేశవులు, గై లక్ష్మణ్, శ్రీనివాస్, సుబ్బారెడ్డి, సాయికష్ణ, బండి శివకుమార్, సింగం ప్రశాంత్, భాను ప్రకాష్ దిలీప్, సుధాకర్, సాంబయ్య ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పట్టణ పరిధిలోని సోమిడి గ్రామంలో శ్రీ సోమేశ్వర ఆలయంలో జరుగుతున్న నాగేంద్రస్వామి, భక్తాంజనేయ, నవగ్రహమూర్తుల పునః ప్రతిష్ఠాపన పూజలలో భాగంగా రెండవ రోజు ఆదివారం గణపతి పూజ పంచగవ్యప్రాసనం ప్రతిష్టాంగ దేవతామూర్తుల మూలమంత్ర హవనములు, ప్రతిష్టామూర్తుల జలాధివాస, ధాన్యాధివాస, షయాదివాస పూజలు వైభవంగా జరిగాయి కార్యక్రమంలో వేద పండితులు ప్రతిష్ఠ వైదిక నిర్వాహకులు అయినవోలు రాధాకష్ణ, ఐనవోలు సాయికష్ణ శర్మ ల నిర్వహణలో వేద పండితులు యల్లంభట్ల క్రాంతికుమార్ శర్మ,తిగుళ్ళ శ్రీనివాస శర్మల కర్తుత్వంలో పూజలు జరిపారు, ఎల్లంబట్ల రవీందర్ శర్మ, కందికోట శ్రీనివాస్ శర్మ, శంకర్ శర్మ సాయి దత్త,వేణు స్వామిలు దేవతా మూల మంత్ర జప, పూజ,హెూమాలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో భక్తాంజనేయ విగ్రహ దాతలు సుంచు అశోక్ కవిత, నవగ్రహ విగ్రహ, అన్నదాతలు చింత కుంట ప్రవీణ్ కుమార్ స్రవంతి,గ్రామ పెద్దలు చుంచు చంద్రయ్య, శ్రీహరి, పోలుసాంబమూర్తి, పెసరరాజు, సుంచు సహదేవ్,సుంచు శేషాద్రి, రావుల చంద్రగుప్త , గురు మూర్తి ,మేకల శంకర్ ,శంకర్, లక్ష్మీనారాయణ, బొల్లి చంద్రయ్య, చుంచు ధనంజయ,చంద్రయ్య తది తరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

అక్కడికక్కడే ఒకరు..చికిత్స పొందుతూ మరోకరు...

జయగిరిలో విషాదం..



నవతెలంగాణ-హసన్ పర్తి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన జయగిరి - మునిపల్లె గ్రామాల మధ్య ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. అక్కడికక్కడే ఒకరు.. చికిత్స పొందుతూ మరోకరు మతి చెందడంతో ఇరు గ్రామాల్లో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. ఘటన స్థలాన్ని ఇన్ స్పెక్టర్ గోపి పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మతదేహాలను ఎంజిఎం మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ గోపి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. జయగిరికి చెందిన శీలం సందీప్ (20) ఇంట్లో ఇంటి పనులు జరుగుతున్నాయి. మునిపల్లి గ్రామానికి వలుస వచ్చిన కొంకటి కుమారస్వామి (35) మేస్త్రిగా వచ్చారు. ఆదివారం పని ముగిసిన తరువాత కుమారస్వామి మేస్త్రిని మునిపల్లిలో దించి రావడానికి తన ద్విచక్రవాహనం పై సందీప్ జయగిరి నుంచి మునిపల్లికి బయలుదేరాడు. ఈ క్రమంలో జయగిర్ - మునిపల్లె గ్రామాల మధ్య వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అతివేగంగా రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో సందీప్ అక్కడిక్కడే మతి చెందగా కుమారస్వామికి బలమైన గాయాలు అయ్యాయి. మెరుగైన చికిత్స కోసం స్థానికులు కుమారస్వామిని 108 అంబులెన్స్ వాహనంలో ఎంజీఎం కు తరలించగా చికిత్సపొందుతూ బాధితుడు మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇన్ స్పెక్టర్ గోపి మతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు కమిషనరేట్‌లో పోలీస్ గ్రీవెన్స్ రద్దు

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లోనేడు(సోమవారం) జరగాల్సిన పోలీస్ గ్రీవెన్స్ ను అనివార్య కారణాలతో రద్దు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఫిర్యాదుదారులు ఎవరు తమ ఫిర్యాదులను అందజేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి రావద్దని సిపి తెలియజేశారు.

అలుపెరుగని అడ్లూరుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రముఖ రిటైర్డ్ మ్యాథ్స్ లెక్చరర్ గణిత అష్టావధాని అడ్లూరు నరసింహమూర్తి గౌరవ డాక్టరేట్ (పీహెచ్‌డీ) డిగ్రీ అవార్డును గోవా రాష్ట్రంలో వచ్చే నెల సెప్టెంబర్ 9 వ తేదీన గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ చేతుల మీదుగా స్వీకరించనున్నారు. ఈసందర్భంగా చీఫ్ ఫెసిలిటేటర్ డా.గుజ్జారి శ్రీధర్ బాబు, డా. జోస్యుల వేంకట రమణమూర్తి, డా. హరి సనత్కుమార్, డా. వివి గురునాథశర్మ, డా.అబ్బాడి భుజేందర్ రెడ్డి, నన్నపురాజు రమేశ్వర రాజు, శిష్టా రాజేశ్వర శాస్త్రి, హరి లక్ష్మీనర్సయ్య, దేవునూరి ఆనంద్, డా.ఆకునూరి విద్యాదేవి, గంపా రాధాకిషన్, తూపురాణి సీతారాం, బొట్ల చక్రపాణి, ప్రభాకరరెడ్డి, ప్రేరణ పెండ్లి ఉపేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేసి అడ్లూరును అభినందించారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్టోన్ క్రషర్లను సీజ్ చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

అధికార అండదండలతో ఎటువంటి అనుమతులు లేకుండా సహజ వనరులను దోచుకుంటూ బోర్ బ్లాస్టింగ్ దెబ్బలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కొత్తగట్టు క్రషర్లను వెంటనే మూసివేయాలని బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు అధికారులను డిమాండ్ చేశారు.ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీనివాస స్టోన్ క్రషర్ లో శనివారం బండలు బ్లాస్ట్ చేస్తుండగ ఛత్తీస్ ఘడ్ కు చెందిన లక్ష్మణ్ అనే గిరిజనుడు చనిపోతే ఆదివారం వారి కుటుంబ సభ్యులు లేకుండా ఎంజియం లో పోస్ట్ మార్టం నిర్వహించి అంబులెన్స్ మాట్లాడి ఎలా పంపిస్తారంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు.లక్ష్మణ్ మతదేహ తరలింపును అడ్డుకొని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు మాట్లాడుతూ కొత్తగట్టు, మల్కపేట,గూడెప్పాడ్ ప్రజలు ఎంత చెప్పినా పట్టించుకోకుండా స్టోన్ క్రషర్ లు పరిమితి కి మించి బాంబులు పెట్టడం ద్వారా ఇండ్ల పునాదుల,గోడలు పగుళ్ళ పడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.క్రషర్లలో బోర్ బ్లాస్టింగ్ దెబ్బలతో వెలువడే కాలుష్యం, దుమ్ముధూళి పీల్చుకొని ప్రజలు క్యాన్సర్ బారిన పడి అనారోగ్యంతో చస్తున్నా అధికారులకు చలనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్టోన్ క్రషర్ లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లక్ష్మణ్ కుటుంబానికి క్రషర్ యాజమాన్యం 10 లక్షల పారితోషికం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.భూగర్భజలశాఖ, పర్యావరణ శాఖ వెంటనే శ్రీనివాస స్టోన్ క్రషర్ లో ఎంక్వైరీ చేసి పర్మిషన్ లు లేకుండా నడుస్తున్న స్టోన్ క్రషర్ లను వెంటనే సీజ్ చేసి ప్రజల ప్రాణాలను,పర్యావరణాన్ని కాపాడాలని శనిగరపు రాజు డిమాండ్ చేశారు.

ఎస్టీ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- నెక్కొండ



నెక్కొండ మండలంలోని ఎస్టీ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ కోరారు. నెక్కొండలలో ఎస్టి హాస్టల్ లో ఎస్ఎఫ్ఐ బందంతో కలిసి ఆదివారం సందర్శించారు. అనంతరం విద్యార్థులతో నూతన జాతీయ విద్యా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించి, అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. అలాగే హాస్టల్ లో సరైన వాష్ రూములు లేవని, అలాగే హాస్టల్ కి త్రాగునీరు సౌకర్యంకు మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే చార్జీలు సరిపోవడం లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలను పెంచాలన్నారు. విద్యార్థులు హాస్టల్ నుండి మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు చేరుకోవాలంటే చాలా దూరం ఉండటం వలన పాఠశాలకు నడుచుకుంటూ వెళ్ళేసరికి చాలా ఆలస్యం అవుతుందని తక్షణమే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ , అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బానోత్ ప్రవీణ్, బానోత్ మహేష్, అనిల్, రాజ్ కుమార్, అశోక్, తరుణ్, సురేష్ ,సాగర్, మధు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి

రతి రామ్ తండా గ్రామ సర్పంచ్ గుగులోతు బిక్కు నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో రతి రామ్ తండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆ గ్రామ సర్పంచ్ గుగులోతు బిక్కు నాయక్ అన్నారు. నెల్లికుదుర్ మండలంలోని రత్తి రామ్ తండా గ్రామ పంచాయతీలోని సింగ్యతండాలో అయిదు లక్షలతో,బిడి తండా లో రెండు లక్షల ఎస్డిఎఫ్ నిధులతో సిసి రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ ఆయన మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ సర్పంచ్ గుగులోత్ బిక్కు నాయక్ మాట్లాడుతూ ఈ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని తండాలలో రోడ్డు సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో పనులు నిర్వహిస్తున్నామన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతోనే మండలం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డ్ మెంబర్ గుగులోత్ సజ్జన్, గ్రామ నాయకులు అశోక్, మస్తాన్, సెట్టం, చందు,మేగ్య, శ్రీరాం శ్రీరాం, చందు, బాలాజీ, చంప్ల మహిళలు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేడు సామ్యూల్ తెలిపారు. ఆదివారం స్థానిక గ్రామ రైతు వేదిక భవనంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు, జిల్లా ఉపాధ్యక్షులు మండల కృష్ణమూర్తి పర్యవేక్షణలో నూతన కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీలో ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు పప్పుల వెంకన్న(108), ఉపాధ్యక్షులు మల్లెపాక రమేష్, దార్ల భాస్కర్, మహంకాళి యాకయ్య, నాగెల్లి సుధీర్, ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం రామ్, కోశాధికారి గోపదాస్ కృష్ణ, సహాయ కార్యదర్శి బేతమల్ల మనోజ్, గాడుదుల గణేష్, తమ్మడపల్లి సురేష్, ఎండి అమీర్, దేవులపల్లి సునీల్, సలహాదారులు గుజ్జునూరి వెంకన్న, ఎర్రం విజయ్ కుమార్, పప్పుల శ్రీశైలం, కావటి నరసయ్య, ప్రచార కార్యదర్శి పసునూరి కార్తీక్, చీదురు రాము, సూర్య నాయక్, అజ్మీర వీరన్న, గౌరవ సలహాదారులు దార్ల రామ్మూర్తి, గుజ్జునూరి బాబురావు, తమ్మడపల్లి యాదగిరి, బేతమల్ల వెంకట సోములు, సాంస్కృతిక, క్రీడాకార్యదర్శులు నాగెల్లి మురళి, పసునూరి జంపయ్య, బూర రాజేష్, కార్యవర్గ సభ్యులు పప్పుల యాకన్న వార్డు మెంబర్, నాగెల్లి ఉప్పలయ్య, పప్పుల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

జనగామ జిల్లా ఇంఛార్జి ఎమ్మార్పీఎస్ మడిపెల్లి శ్యాం మాదిగ



నవతెలంగాణ-జఫర్‌గడ్

ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సి సంక్షేమ వసతి గృహం వద్ద ఎమ్ఎస్పీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల మండల సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల ఇన్చార్జ్ ఆరూరి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మడిపెల్లి శ్యామ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగలంతా ఏకతాటిపైకి వచ్చి వర్గీకరణ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దాంట్లో భాగంగా కమిటీ నిర్మాణాలను త్వర త్వరగా పూర్తిచేసి హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో సేవకులంతా సమిదల్లాగా పోరాటం చేయాలని ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో వేసి మన ఐక్యతను చాటాలని మనల్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలను ఎండ కట్టాలని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేస్తున్న ప్రభుత్వాలకు చెంపపెట్టుగా హైదరాబాదులో జరిగే విశ్వరూపం మహాసభ ఉండబోతుందని ఆ విశ్వరూప మహాసభ నా భూతో నా భవిష్యత్తు అనే విధంగా జరగబోతుందన్నారు. 12% ఉన్న మాదిగలను మోసం చేయాలని చూస్తే ఏ పార్టీ అయినా రాజకీయంగా సమాధి కాక తప్పదని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్లో చట్టబద్ధత తీసుకురావడం ద్వారా ఎస్సీలలో ఉండబడుతున్నటువంటి 59 కులాల హక్కులను కాపాడిన వారు అవుతారని వారి జీవితాలలో వెలుగు నింపడానికి అవకాశం ఉంటుందన్నారు. అనేక సందర్భాలలో దళితుల సాధికారతయని దళితుల సంక్షేమ మాకేయమని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో వాటిని అమలుపరిచే దిశగా ప్రభుత్వాలు ఫెయిల్ అవుతున్నాయని. దళితులు ఎస్సీలకు కావాల్సిన వర్గీకరణ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి మండల ఇంచార్జ్ గాడె శ్రీధర్ మాదిగ,సీనియర్ నాయకులు చింత ఎల్లస్వామి మాదిగ,మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ తాటికాయల హరికష్ణ మాదిగ, నాయకులు రడపక సత్యం, మాదిగ గాదపాక మధు మాదిగ తాటికాయల యాదగిరి, మారేపల్లి ఎల్లయ్య,తాటికాయల ఏకనాథం, బండ్ల సుదర్శన్, ఎమ్మెల్యే బొట్టు జకర్య రామచంద్రన్, నరేష్, అభిషేక్ సునీల్ అఖిల్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎమ్మెల్యే రెడ్యా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఎంపీ మాలోత్ కవిత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు డీఎస్ రవిచంద్ర డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్, సర్పంచులు, అధికారులు నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మాలోత్ కవిత గజమాలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సతీమణికి గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా బీఆర్ఎస్ శ్రేణులు భారీ కేకు తీసుకొచ్చి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, మూలమురళీధర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మంగపతి రావు, ధారసింగ్, చెన్నయ్య, చెన్నారెడ్డి మండల కో ఆప్షన్ మోసిన్ బేగ్, యూత్ మండల అధ్యక్షులు మురళి, మంగీలాల్, బీఆర్ఎస్ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఓయూ క్యాంపస్‌లో...



స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ శాగంటి రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఓయూ క్యాంపస్‌లో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్న నాయకుడన్నారు. ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా శ్రేయస్ కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ నాయకులు నాగన్న, మహేందర్, వెంకన్న, కిరణ్, శ్యామ్, సురేష్, గణేష్, ప్రసాద్, గోపి పాల్గొన్నారు.

నేడు గిరిజన గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు : డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-పాలకుర్తి

2023-24 విద్య సంవత్సరానికి బాల, బాలికల గిరిజన గురుకులాల్లో ఇంటర్ ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నేడు సోమవారం స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని గిరిజన గురుకులాల వరంగల్, కరీంనగర్ రీజియన్ కోఆర్డినేటర్ డి.ఎస్ వెంకన్న విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఎంపీసీ, బైపీసీలో అడ్మిషన్ల కోసం తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో గిరిజన గురుకుల కళాశాలలకు హాజరు కావాలని తెలిపారు. గిరిజన గురుకుల కళాశాలలో అడ్మిషన్ కోసం గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మాత్రమే అవకాశం అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలికల విభాగంలో హనుమకొండ, పర్వతగిరి, పాలకుర్తి మండలంలోని గూడూరు, మూడుచెక్కలపల్లి, బాలుర విభాగంలో యాకూబ్ పుర, నర్సంపేట గురుకులాల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ఆయా గురుకుల కళాశాలలకు ఉదయం 10 గంటలకు చేరుకోవాలని సూచించారు. వివరాల కోసం 8978450045, 8333925360, 8919551854,9390028500,9492909493 నంబర్లను సంప్రదించాలన్నారు.



నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటా

ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-కొత్తగూడ

నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడ గంగారం మండలాల కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటానని ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీకార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ 47వ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిన రవికుమార్, అప్సర్ రాకేష్, మొదలైన కార్యకర్తలకు గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి మూడోసారి సీఎంగా గెలిపించాలని కోరారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన అమరుడు జగదీష్ అన్న ఆశయ సాధనలో పయనించాలన్నారు. జగదీష్ అన్న కలలు కన్న ములుగు నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోత్ జవహర్లాల్ నెహ్రూ,మండల నాయకులు కొలిపాక సదానందం, సిరిగిరి సురేష్, పూల యాదగిరి, ధనసరి శ్రీరాములు, బానోత్ రమేష్, వేలుబెల్లి ఎంపిటిసి మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డిపల్లి ఎంపిటిసి ననబోతుల స్వప్న లింగన్న, సర్పంచులు అజ్మీరా మంగమ్మ రవి, అజ్మీరా రజిత రమేష్ నాయక్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో బీజేపీ జెండా ఎగురడం ఖాయం

కర్ణాటక రాష్ట్ర హుబ్లీ ధార్వాడ్ ఎంఎల్ఎ మహేష్



నవతెలంగాణ-తొర్రూరు

రాబోయే ఎన్నికలలో పాలకుర్తి నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగుర ఎయడం ఖాయం అని కర్ణాటక రాష్ట్ర హుబ్లీ ధార్వాడ్ ఎంఎల్ఎ మహేష్ తంగినకై ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక కిరాణా సంఘం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.బిజెపి చేపట్టిన ప్రవాసీ యోజన కార్యక్రమం లో రాష్ట్రంలోని119 నియోజకవర్గాలలో ఒక్కో ఎంఎల్ఎ వారం రోజుల పాటు విస్తృత పర్యటన చేసి పార్టీ పటిష్టత కోసం పని చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగుతోంది అని తెలిపారు. ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని సాధ్యం కాని హామీలు ఇచ్చి మోస పూరిత మాటలతో ప్రజలను మరో సారి మోసం చేయడానికి కెసిఆర్ కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల కోసం 4 కోట్ల ఇండ్లు నిర్మించి అర్హులైన పేదలకు అందించడం జరిగిందని, రాష్ట్రంలో కెసిఆర్ సర్కారు కనీసం లక్ష ఇండ్లు కూడ కట్టించి ఇవ్వ లేక పోయారన్నారు.బిజెపి జాతీయ నాయకత్వం తెలంగాణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో బిజెపి కార్యకర్తలు కంకణబద్దులై పని చేస్తున్నారని ఖచ్చితంగా రాబోయే ఎన్నికలలో పాలకుర్తి నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగురడం ఖాయం అని తెలిపారు.పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్యలేగా రాంమోహన్ రెడ్డి, కర్ర శ్రీనివాస్ రెడ్డి, పాకనాటి ధామోదర్ రెడ్డి, కోటేశ్వర్,రంగు రాములు, మహేందర్, శంకర్, పల్లె కుమార్, ఘన్నీసురేష్, సుధాకర్ రవి, రవి బాబు, నరేందర్, రాజేష్, శివ, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపాలి

కర్ణాటక ఎమ్మెల్యే ఎం.ఆర్ పాటిల్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపాలని కర్ణాటక ఎమ్మెల్యే ఎం.ఆర్ పాటిల్ అన్నారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన సమావేశం నియోజక వర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీపార్టీ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. కేసీఆర్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, మోడీ పాలన పై మక్కువ చూపుతున్నారని అన్నారు. కిసాన్ యోజన, సురక్ష బీమా యోజన, వంటి అనేక ప్రజా పథకాలు అవినీతి రహితంగా, పారదర్శకంగా దేశమంతటా అందిస్తున్నారన్నారు. కేంద్ర నిధులతోనే గ్రామాల్లో మౌళిక సదుపాయాలే కాకుండా, ప్రధాన జాతీయ రహదారి అభివృద్ధి నిదర్శనమని అన్నారు. రాష్ట్రప్రజలకు కేసీఆర్ చెప్పిన మాటలు మోసపూరితమైనవని వివరించారు. రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అవినీతి రహిత రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వాలు రావాలని పీఎం మోడీ ఆగస్టు 15న సంబోధించారని,పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసు వెంకన్న, ఉడుగుల రమేష్, బొజ్జపల్లి సుభాష్, చిలుక విజయరావు, అశోక్, వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు గట్టు కృష్ణ, దిలీప్, తౌటి సురేష్ గౌడ్, పూండ్రు నవీన్ రెడ్డి, రడపాక ప్రదీప్, శరత్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, జిల్లా, నియోజక వర్గ, అనుబంధ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట్ట గ్రామంలో బీ అర్ఎస్ నాయకులు ప్రజ్ఞాపురం శ్రీనివాస్ తల్లి అయిన టువంటి ప్రజ్ఞాపురం లక్ష్మీ వయసు(67) సంవత్సరాలు ఈమె గత కొద్ది రోజులు అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ కమలాకర్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారితో మాట్లాడుతూ తమ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని ఆపద సమయాలలో ఆదుకుంటానని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న ప్రజలు గ్రామానికి అనేక అబివృద్ధి పనులు చేస్తూ కులమత బేధాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ఆపద సమయాలలో అందరినీ ఆదుకుంటున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ, ముక్కెర మహేందర్,సర్పంచ్ సతీమణి గీత గ్రామస్తులు ముక్కెర రాజు ప్రజ్ఞాపురం సత్యనారాయణ కల్లూరి గణేష్, ప్రజ్ఞాపూర్ నర్సింలు, ప్రజ్ఞాపురం కనకయ్య శ్రీనివాస్, మల్లేష్, రాజేష్, పాతూరి ప్రశాంత్ రెడ్డి,ముక్కెర రామస్వామి తదితరులు ఉన్నారు.

సోషల్ మీడియా యూత్ కోఆర్డినేటర్‌గా అశోక్

నవతెలంగాణ-పెద్దవంగర



సోషల్ మీడియా మండల యూత్ కోఆర్డినేటర్‌గా బొమ్మకల్లు గ్రామానికి చెందిన రంగు అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆదివారం ఎన్నిక చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుత కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలను విస్తతంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు, తోటకూర శ్రీనివాస్, దుంపల కుమారస్వామి, జగ్గా నాయక్, దాసరి శ్రీనివాస్, ఎరుకల సమ్మయ్య, అనపురం వినోద్, ఆవుల మహేష్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలి

రాష్ట్ర ఎన్నికల కన్వీనర్, అడ్వైజర్ కొమ్మినేని భూపాల్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తయారు చేయాలని తెలంగాణ స్కూల్ రికగ్నైజ్డ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికల కన్వీనర్, అడ్వైజర్ కొమ్మినేని భూపాల్ రవు అన్నారు. ఆదివారం స్థానిక సిద్దార్థ హై స్కూల్ ఆవరణలో తెలంగాణ స్కూల్స్ రికగ్నైజ్డ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భోధన విషయంలో సాంకేతికతను ఉపయోగించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.

ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గా ఎన్నిక...

తెలంగాణ స్కూల్ రికగ్నైజ్డ్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా 2023-25 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముత్తినేని జయ ప్రకాష్ (సిద్దార్థ హై స్కూల్ తొర్రూరు), ప్రధాన కార్యదర్శిగా చిర్రా ఏకాంతం గౌడ్ (వివేకవర్ధిని స్కూల్ కేసముద్రం), కోశాధికారిగా వక్కంతాల అప్పారావు (బ్రిలియంట్ స్కూల్ డోర్నకల్), చీఫ్ అడ్వైజర్ గా కుడుముల సాంబార్ రెడ్డి (దంతాలపల్లి), అడ్వైజర్‌గా అనుమాండ్ల దేవేందర్ రెడ్డి (లిటిల్ ఫ్లవర్ స్కూల్, తొర్రూరు), ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే.శ్రీధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరుద్ర పరమాత్మ చారి, చంద్ర దేవ్, వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ రాధాకష్ణ, తొర్రూరు, దంతాలపల్లి, మరిపెడ, డోర్నకల్, మహబూబాబాద్, కేసముద్రం, కురవి, నరసింహులపేట, నెల్లికుదురు మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఉప్పలయ్య అకాల మృతి పార్టీకి తీరని మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మక్క పెళ్లి మొండ్రాయి గిర్నితండ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన సింగపురం ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు నియోజక వర్గంలో పార్టీ పరిస్థితులు, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి గల వాస్తవిక పరిస్థితిని వివరించారు. తనపై అధిష్టానం ఆశీస్సులు ఉండాలని కోరినట్లు తెలిపారు. అనంతరం ఇందిరను శాలువాతో ఖర్గే అభినందించారు.

టీపీసీసీ ఉపాధ్యక్షులు సాంబయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాబయ్య పుట్టినరోజు సందర్భంగా మండలం నేలపోగుల గ్రామంలో రాత్రి ఎంపీటీసీ సాంస్కతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ నర్సయ్య ఆధ్వర్యంలో నేలపోగుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సాంబన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ళ సామెల్, మైల్ల ఉప్పలయ్య గొల్ల కొమురయ్య, గైని చిన్న అబ్బయ్య,జనగాం అబ్బాయిలు గుగ్గిళ్ల యాదయ్య, కాలి నర్సయ్య, యూత్ నాయకులు గైని ప్రవీణ్ ఆకుల సాయి కందగట్ల భాస్కర్, జనగాం నరసింహులు, గుగ్గిళ్ళ నాగరాజు, మైల రాజు, సుమంత్, గుగ్గిల సోమయ్య, గుగ్గిల గణేష్, బోడ వేణు, కాలి వేణు, శివశంకర్ వంశి, దయకర్, వేణు, సీనియర్ నాయకులు, గ్రామస్తులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



గ్రామ సభల ద్వారానే గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక చేయాలి

తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

గ్రామసభల ద్వారానే గహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి డిమాండ్ చేశారు. .ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాజీ పిఎసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలో పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సందర్భంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వారి చర్యలు ఉన్నాయన్నారు. అదేవిధంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు కేటాయించకుండా గ్రామాలలో గహలక్ష్మి ద్వారా ఇండ్లు నిర్మాణం జరుగుతాయని అబద్ధపు ప్రచారం చేస్తూ ప్రజల్ని గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన నియమావళి ప్రకారం రేషన్ కార్డు తప్పనిసరి చేయడం జరిగింది కానీ, గత నాలుగు సంవత్సరాలుగా రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, రేషన్ కార్డు లేని కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వాలు ఎలాంటి ప్రజా సంక్షేమ పథకాలు నైనా గ్రామసభల ద్వారానే ఎంపిక జరిగేదని కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. గత ఎన్నికల ముందు రెండు పడకల ఇల్లు నిర్మించుకోవడానికి పత్రాలు ఇచ్చి ఇప్పటివరకు నిర్మించి ఇచ్చిన దాఖలు లేవని ఎన్నికల ముందు హడావుడి చేయడమే అని విమర్శించారు. ఎన్నికల ముందు అధికారులకు లబ్ధిదారులు ఎంపిక చేస్తామని గ్రామాలలో తిప్పడం అంటేనే వారి దివాల కోరుతనానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, అచ్చిరెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, మేకల కుమార్, సుంచు సంతోష్, దీకొండ మధు, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోయిన రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిరాం నాయక్, రాయి పెల్లి రాజు, జలగం రామ్మూర్తి గౌడ్, కల్లూరి కుశాల్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా అనిల్ కుమార్

తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం (తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్) రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా మర్సకట్ల అనిల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, ప్రధాన కార్యదర్శి యారా కుమార్ లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం తొర్రూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సంఘం సమావేశంలో అనిల్ కుమార్ ను రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు కూన సతీష్,అనుమాల సుధాకర్, లడే మహేందర్ తదితరులతో కలిసి మర్సకట్ల అనిల్ కుమార్ ని ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం అనిల్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు లో వక్ష శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నిక తనపై మరింత బాధ్యతను పెంచిందని, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని తెలిపారు. అనిల్ గతంలో ఆర్జెడి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా వైఎస్ ప్రెసిడెంట్ గా, మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంటుగా పని చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కూన సతీష్, యనమాల సుధాకర్, లడే మహేందర్, దేశెట్టి యాకన్న, సూర్య ప్రకాష్, శివ మహిళా నాయకురాలు శుక్లాంబరం, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కళలను పరిరక్షించాలి : నక్క సైదులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కనుమరుగు అవుతున్న ప్రజా కలలను ప్రభుత్వం పరిరక్షించాలని ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ నక్క సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సంఘం సమావేశం గజ్జి రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1942లో ఆవిర్భవించిన ప్రజానాట్యమండలి నాటి నుండి నేటి వరకు ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం అవుతూ. ప్రజా ఉద్యమాల వైపు ప్రజలని మళ్లించడంలో ముందు ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రాట ఆట వీధి నాటకాలు బుర్రకథల రూపంలో వర్గాలకు చైతన్యం నింపిన సంఘం ప్రజానాట్యమండలి అన్నారు. కనుమరుగు అవుతున్న ప్రజకలలను ప్రభుత్వం పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వృత్తి, ప్రజాసంఘాల నాయకులు బొల్లం అశోక్,ఎండి యాకూబ్, బోర స్వామి, మట్టపల్లి కుమార్, తిమ్మిడి రవి, మహేష్, కొండ రాము, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన మహిళపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

హైదరాబాద్‌లో గిరిజన మహిళపై పోలీసులు అకారణంగా విచక్షణ రహితంగా దాడి చేసి గాయపర్చడం హేయమైన చర్యని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (జాతీయ మానవ హక్కుల మండలి) మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. గిరిజన మహిళని చూడకుండా పోలీసులు అసభ్య పదజాలంతో దూషిస్తూ బూటు కాలుతో తన్నడం సరికాదన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత గిరిజన మహిళకు అండగా నిలిచి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ ఫౌండేషన్ టేకుమట్ల మండల ఇన్‌చార్జి జెట్టి రమేష్ తమ్ముడి వివాహం జుక్కల్‌లోని బీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. వధూవరులు సురేష్ యాదవ్,అనూషాను జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, వైస్ చైర్మన్ ఓరుగంటి సాగర్, చిట్యాల మండల ఇన్‌చార్జి లౌడియ రాజ్ నాయక్ ఆశీర్వదించారు. సభ్యులు బొగ్గుల నాగరాజ్, చింతకింది రాజు, మస్క శంకర్, బల్ల శ్రావణ్, బల్ల సంపత్, నేన్నెలా రాకేష్, కవ్వాల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ జయంతిని విస్మరించిన కాంగ్రెస్ నాయకులు ?

నవతెలంగాణ-మహదేవపూర్

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు విస్మరించారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ మహదేవపూర్ మండలంలో జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ లో ఇటీవల బీఆర్ఎస్ నుండి చేరిన ఎంపీపీ, కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను జరుపుకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. సీనియర్ నాయకులు పదవులు పొందిన వారు జరపలేదని తమకేం సంబంధమని జూనియర్ నాయకులు అనుకున్నట్లు సమాచారం.



బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహాయం చేయడం సంతప్తి కరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి

నవతెలంగాణ - ములుగు

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ములుగు ఏరియా ఆస్పత్రిలో రోగులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత నిప్పుల భిక్ష పతి, మామిడి శెట్టి కోటి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆదర్శ నేత అని అన్నారు. దేశం ప్రపంచంతో పోటీ పడటంలో రాజీవ్ గాంధీ పునాదులు వేశారని గుర్తు చేశారు. 18 ఎండ్లకే ఓటు హక్కు ఇచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దేనని కొనియాడారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చింది కూడా రాజీవ్ గాంధీనేనని అన్నారు. టెక్నాలజీను పరిచయం చేసిందే రాజీవ్ గాంధీ అని వెల్లడించారు.దేశ వ్యాప్తంగా తాగు నీరు ఇవ్వాలని విజనరీ ఉన్న నేత రాజీవ్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యాసం రవి కుమార్,ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, చాక్రపు రాజు,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మౌలానా, గందే శ్రీను జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలోని తిమోతి అనాధ బాలుర ఆశ్రమంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీటవేశారని కొనియాడారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, యూత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, మహిళ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, కుంభం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన మంగపేటలో కాంగ్రేస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళుల అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, నాయకులు పూజరి సురేందర్ బాబు, అయ్యోరి యానయ్య, తూడి భగవాన్ రెడ్డి, గడ్డం చిరంజీవి, నరసింహారావు, శ్యాంలాల్, కోడేల నరేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సందర్శకులతో కిక్కిరిసిన ఆలయాలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనసింహ స్వామి ఆలయం, వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లక్ష్మీనర్సాపురంలో శ్రీనాగులమ్మ ఆలయానికి ఆదివారం సందర్శకులు పోటెత్తారు. పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున హేమాచలానికి సందర్శకులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సమీపంలోని ద్వైత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాలు అందించి ఆలయ చరిత్ర వివరించారు. ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో దేవస్థానం ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగింఆచరు. రాజుపేట శివారు లక్ష్మీనర్సాపురంలోని నాగులమ్మ ఆలయంలో ప్రజలు పూజలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ, ఆలయ పూజారి బాడిశ నాగరమేష్ తగిన ఏర్పాట్లు చేశారు.



మనమెంతో... మనకన్ని సీట్లు కావాలి

భూపాలపల్లి, మంథని సీట్లు బీసీలకే కేటాయించాలి

బీసీల ఓట్లు బ్రహ్మాస్త్రం కావాలి

బీసి సంక్షేమ సంఘం నాయకులు శేఖర్ నాని

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన బీసీలకు తగినన్ని సీట్లు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాని డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూపాలపల్లి, మంధని రెండు నియోజకవర్గాల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మాత్రమే సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 55శాతం పైగా ఉన్న బీసీల ఓటు ప్రతి ఎన్నికలలో బ్రహ్మాస్త్రంగా మారబోతుందని, బీసీలంతా ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధించవచ్చని, కల్లబొల్లి కబుర్లు చెప్పి పబ్బం గడుపుకునే రాజకీ య నాయకులకు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. మన ఓటు మనమే వేసుకొని మన బ్రతుకులు ఉద్ధరిం చుకుందామని సూచించారు. రాజకీయ పార్టీలు అత్యధికంగా బీసీలకు సీట్లు కేటాయించడం ద్వారా 2024లో ముఖ్యమంత్రి అయ్యే ఛాన్స్ కూడా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి బీసీ బిడ్డ జాగతమై ఓటును ఆయుధంగా వాడుకొని ఇకనైనా మన బతుకులు, పిల్లల బతుకులు మార్చుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకునే నేతలకు బీసీల ఓటే బ్రహ్మా స్త్రం కావాలన్నారు. బీసీలను పట్టించుకోని రాజకీయ నాయ కులు కపట ప్రేమ ఒలకబోసేందుకు సిద్ధమౌతున్నారని, వారికి చరమ గీతం పాడుతామమని అన్నారు. రానున్న ప్రతి ఎన్నికల విషయంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం దృష్టి సారిస్తామని, బీసీలు ఏకమై బీసీ రాజ్యాధికారం దక్కే దిశగా అడుగులు వేయాలని కోరారు. 2024లో బీసీ ముఖ్యమంత్రి ఐతే తప్పేం టని ప్రశ్నించారు. ముఖ్యంగా భూపాలపల్లి, మంథని నియో జకవర్గాల్లో బీసీలకు మాత్రమే టికెట్ ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు.



థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను సస్పెండ్ చేయాలి

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్

నవతెలంగాణ-గణపురం

గిరిజన మహిళపై హైదరాబాద్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజునే ఒక మహిళను కాపాడాల్సిన రక్షకబటులు అర్ధరాత్రి దాకా ఒక మహిళను తిప్పుకొని స్టేషన్ తీసుకెళ్లి విచక్షణా రహితంగా కొట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. పేరుకే షీ టీమ్స్ ఏర్పాటు చేశారన్నారు. కొందరు పోలీసుల వల్ల పోలీసు వ్యవస్థపైనే ప్రజల్లో పూర్తి నమ్మకం పోయె ప్రమాదం ఉందన్నారు. వెంటనే సదరు పోలీసులను శిక్షించి బాధిత మహిళకు న్యాయం చేయాలని కోరారు. లేదంటే బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-మంగపేట

ఆర్థిక ఇబ్బందులు తన చదువుకు అడ్డంకిగా మారాయని క్షణికావేశంలో ఓ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలోని బిక్షంపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని బిక్షంపేట గ్రామానికి చెందిన సారగాని మంగ శ్రీనుల కుమారుడు సతీష్ (18) ఏటూర్‌నాగరం జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశాడు. ఉన్నత చదువుల నిమిత్తం హన్మకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో చేరి బిక్షంపేట నుండి హన్మకొండలోని కళాశాలకు వెళ్లి వస్తూ చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రతిరోజు కళాశాలకు వెళ్ళి రావడం ఇబ్బందిగా ఉందని హాస్టల్ లో ఉండి చదువుకుంటానని తల్లి మంగను హాస్టల్ ఫీజు కోసం డబ్బులను అడిగాడు. కూలి పని చేసుకుని బతికే తన వద్ద అంత డబ్బు లేదని తల్లి మంగ చెప్పించి. ఇక తను చదువుకోలేనని భావించి మనస్తాపంతో ఇంట్లో ఎవరులేని సమయంలో క్షణికావేశంలో తన చెల్లి చున్నీతో వంటగదిలో ఉరి వేసుకుని ఆత్మచేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.